## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 సంచిక :171 మంగళవారం 21-1-2025 ఎడిటర్: వేణుగోపాల్‌రెడ్డి వెల: రూ.2 : 6 పేజీలు : 2




Dr. Y.S.R. HORTICULTURAL UNIVERSITY
(FINANCIAL POWERS) REGULATIONS, 2011

Dr. Y.S.R. HORTICULTURAL UNIVERSITY
Venkataramannagudem-534 101,
West Godavari District, A.P.

September 2011

Dr. Y.S.R. HORTICULTURAL UNIVERSITY
ADMN. OFFICE: VENKATARAMANNAGUDEM
WEST GODAVARI DISTRICT-534 101 (A.P)
*****

Cir. Memo. No.293/Acad./DH/2024 Dated:22.03.20

Sub: Dr.YSRHU – Academic – Dean of Horticulture Section – Cert... procedural lapses levelled at COH, Anantharajupeta and RAO, Tirupat... Visit of facts finding committee – Regarding.

Ref: 1. Memo. No.293/Acad./DH/2024, Dated: 09.02.2024 of the Registr... Dr.YSRHU.
2. Memo. No.293/Acad./DH/2024, Dated: 14.02.2024 of the Registr... Dr.YSRHU.

-oOo-

Through the reference (1) cited above, a fact finding committee has been constituted ...now the facts regarding procedural lapses levelled at Regional Accounts Office, Tirup... and College of Horticulture, Anantharajupeta. The committee has decided to visit t... College of Horticulture, Anantharajupeta on 27.03.2024 and Regional Accounts Offic... Tirupati on 28.03.2024 so as to conduct the detailed enquiry.

In this regard, the Associate Dean, College of Horticulture, Anantharajupeta ...equested to instruct all the staff members (Teaching, Non-Teaching, Outsourcing ...ontract) to be available to attend before committee on 27.03.2024 without fail.

The Assistant Comptroller, Regional Accounts Office, Tirupati is requested to instru... ...ll the staff members to be available to attend before committee on 28.03.2024 without fail.

Further, all the Head of Research Stations / KVKs /HPTs of Rayalaseema Zo... ...ncluding Officer on Special Duty, COH, Pulivendula are hereby requested to submit th... ...rievances if any before committee on 28.03.2024 at CRS, Tirupati.

(A.S. PADMAVATHAMMA)
DEAN OF HORTICULTURE
CHAIRMAN OF ENQUIRY COMMITT...

...he Associate Dean, COH, Anantharajupeta
...he Asst. Comptroller, RAO, Tirupati.
...ll the Heads of Research Stations / KVKs / HPTs of Rayalaseema Zone including OSD, COH, Pulivendula.
...to all the committee members of facts finding committee.
...: to PA to Registrar / Dean of Horticulture, Dr.YSRHU, V.R.Gudem.
...opy to SF / SC.

### ఉద్యోగుల స్వంతకాలను పోజరి చేస్తున్న..."

# వైస్ ఛాన్సర్ గోపాల్"...?

**ఉద్యోగుల సంతకాలను ట్యాంపరింగ్ చేసిన... "ఎస్ ఆర్ ఉద్యాన యూనివర్సిటీ ఇంచార్జి వైస్ ఛాన్సలర్ గోపాల్"...!!**

**అడుగడుగునా అధికార దుర్వినియోగం...!!**

**ఆలస్యంగా వెలుగుచూసిన నిజాలు...!!**

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ జనవరి 20 జన సముద్రం న్యూస్ అన్నమయ్య జిల్లా డాక్టర్ వై ఎస్ ఆర్ ఉద్యాన యూనివర్సిటీ పరిధిలో : రాయలసీమ రీజియన్ వేలం కమిటీలు టెండర్ ఓపెనింగ్ కోసం కమిటీలు నియమిస్తూ వైస్ ఛాన్సలర్ అప్రూవల్ తో ప్రస్తుత ఇంచార్జి వైస్ ఛాన్సలర్ ఆదేశాల మేరకే అసిస్టెంట్ కంట్రోలర్ బదులు సీనియర్ అసిస్టెంట్ ను కమిటీలలో నియమించినట్లు తెలిసింది.

2లో

# స్వర్ణయుగం మొదలైంది

## అక్రమ వలసలకు ఇప్పటికిప్పుడు అడ్డుకట్ట

## అమెరికాను మళ్లీ గొప్ప దేశంగా మారుస్తా

## అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ప్రమాణస్వీకారం

## అట్టహాసంగా వేడుక.. హాజరైన ప్రముఖులు

## ఉపాధ్యక్షుడిగా జేడీ వాన్స్ ప్రమాణం



వాషింగ్టన్, జనవరి 20: అమెరికాకు స్వర్ణయుగం మొదలయ్యిందని, దేశాన్ని మరోసారి గొప్పగా మారుస్తామని నూతన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. తనకు ఎప్పటికీ అమెరికానే ప్రధానంగా ఉంటుందని ప్రతి పౌరుడికి హామీ ఇస్తున్నట్టు చెప్పారు. అమెరికా 47వ అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ బాధ్యతలు స్వీకరించారు. యూఎస్ క్యాపిటల్‌లో సోమవారం రాత్రి ఈ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ జాన్ రాబర్ట్స్.. ట్రంప్‌తో ప్రమాణస్వీకారం చేయించారు. అమెరికా ఉపాధ్యక్షుడిగా జేడీ వాన్స్ సైతం బాధ్యతలు స్వీకరించారు. ప్రమాణస్వీకారం అనంతరం అధ్యక్షుడి హోదాతో ట్రంప్ మొదటి ప్రసం గం చేశారు. దేశంలోకి అక్రమ వలస లను వెంటనే ఆపేస్తామని, దక్షిణ సరిహద్దులో ఎమర్జెన్సీని ప్రకటించి, బలగాలను పంపిస్తానని ఆయన వెల్లడించారు. మాదకద్రవ్యాల ముఠాలను ఉగ్రవాద సంస్థలుగా ప్రకటిస్తానని చెప్పారు. గల్ఫ్ ఆఫ్ మెక్సికో పేరును గల్ఫ్ ఆఫ్ అమెరికాగా మారుస్తానని, పనామా కెనాల్‌ను మళ్లీ అమెరికా స్వాధీనం చేసుకుంటుందని స్పష్టం చేశారు. అమెరికాలో విస్తృతమైన వనరులు ఉన్నప్పటికీ గత కొన్ని దశాబ్దాలుగా పారిశ్రామిక రంగం క్షీణించిందని, దేశాన్ని మరోసారి తయారీ కేంద్రంగా మారుస్తానని చెప్పారు. అమెరికాను మళ్లీ గొప్పగా మార్చాలనే కారణమే తనను హత్యాప్రయత్నం నుంచి రక్షించిందని పేర్కొన్నారు. ఏ అధ్యక్షుడూ ఎదుర్కోనన్ని పరీక్షలు తాను ఎదుర్కొన్నానని అన్నారు. 2025 జనవరి 20వ తేదీ అమెరికన్ పౌరులకు విమోచన దినంగా ఆయన అభివర్ణించారు.

**బైడెన్‌తో కలిసి క్యాపిటల్‌కు..**

19వ శతాబ్దం నుంచి అమెరికా అధ్యక్షుడిగా ఒకసారి గెలిచి, తర్వాత ఓడినా మళ్లీ రెండోసారి గెలిచిన మొదటి వ్యక్తి ట్రంప్.



# రైతు ఆత్మహత్యలపై అధ్యయన కమిటీ

**9 మంది సీనియర్ నేతలతో ఏర్పాటు: కేటీఆర్**

**ప్రధాన ప్రతిపక్షంగా సర్కారుకు దిశానిర్దేశం చేస్తామని వెల్లడి**

హైదరాబాద్,: రాష్ట్రంలో ఆందోళనకర స్థాయికి చేరిన రైతు ఆత్మహత్యలు, వ్యవసాయ సంక్షోభపరిస్థితులపై అధ్యయనం చేసేందుకు బీఆర్ఎస్ తరఫున ఓ ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసినట్లు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఆధ్వర్యంలో 9 మందితో ఏర్పాటుచేసిన ఈ కమిటీలో మాజీ మంత్రులు సత్యవతి రాథోడ్, జోగు రామన్న, పువ్వాడ అజయ్, ఎమ్మెల్సీలు కోటిరెడ్డి, యాదవరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గోవర్ధన్, రసమయి బాలకిషన్, అంజయ్య యాదవ్ ఉన్నట్లు తెలిపారు.

# రూ.1.63 లక్షల కోట్లు ఇప్పించండి

- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి డిప్యూటీ సీఎం భట్టి వినతి
- ఓఆర్ఆర్ టు ఆర్ఆర్ఆర్ రోడ్లకు రూ.45 వేల కోట్లు
- హైదరాబాద్ మెట్రో రెండోదశకు రూ.24,269 కోట్లు
- రాష్ట్రంలోని వివిధ ప్రాజెక్టులకు నిధులివ్వాలని విజ్ఞప్తి



హైదరాబాద్, : తెలంగాణలో చేపట్టిన వివిధ ప్రాజెక్టులకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.1.63 లక్షల కోట్ల మేర నిధులను మంజూరు చేయించడంలో సహకరించాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కోరారు. ఒడిశాలోని కోణార్క్‌లో జరుగుతున్న 'రాష్ట్రాల గనులు, ఖనిజాల శాఖల మంత్రుల' మూడో జాతీయ సమావేశంలో పాల్గొనేందుకు వెళ్లిన డిప్యూటీ సీఎం.. అక్కడే కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి వివిధ ప్రాజెక్టుల అంచనా వ్యయాలతో కూడిన వినతిపత్రాన్ని ఇచ్చారు. హైదరాబాద్ చుట్టూ

మిగతా 2వ పేజీలో...

# అమెరికాలో తెలుగు యువకుడి హత్య

- ఫుడ్ డెలివరీ చేసి వస్తుండగా దుండగుల
- కాల్పులు.. కారు, డబ్బు ఇవ్వాలంటూ ఘాతుకం
- మృతుడు ఉమ్మడి నల్లగొండ జిల్లా వాసి

ఇద్దరు పిల్లల్ని అమెరికాకు పంపిన వైనం

2లో

# శాసన సభల పని దినాలు పెరగాలి

దీనిపై అవసరమైతే రాజ్యాంగ సవరణ చేయాలి


కొత్త సభ్యులకు శిక్షణ ఇవ్వాలి

అఖిల భారత సభాపతుల మహాసభలో

అయ్యన్నపాత్రుడు

# క్లస్టర్ వ్యవస్థకు కొత్తరూపు

- పంచాయతీల ఆదాయం, జనాభా ప్రాతిపదికన కొత్త గ్రేడ్లు
- గ్రేడ్ల ఆధారంగా సిబ్బంది కేటాయింపులు
- గ్రామ పంచాయతీ వ్యవస్థలో సమూల మార్పులు
- వ్యవస్థ బలోపేతానికి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శ్రీకారం
- అధ్యయనం కోసం ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటుకు నిర్ణయం



# సిగ్గుండాలె.. దుర్మార్గపు మాటలొద్దు

## మీ హయాంలో చేసింది శూన్యం

## బీఆర్ఎస్‌పై మంత్రి ఉత్తమ్ ఫైర్

హైదరాబాద్, తెలంగాణలో అర్హత ఉన్న వారందరికీ రేషన్‌కార్డులు జారీ చేస్తామని మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చెప్పారు. రేషన్ కార్డులో పేరున్న ప్రతి ఒక్కరికీ 6 కిలోల చొప్పున సన్న బియ్యం ఇవ్వాలని నిర్ణయించామని వెల్లడించారు. కొత్త రేషన్‌కార్డుల జారీ, పాత రేషన్ కార్డుల్లో కొత్త సభ్యుల చేరికపై ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని ఆయన మండిపడ్డారు. 'దుర్మార్గపు మాటలు మాట్లాడొద్దు. పదేళ్లలో మీరు 40 వేల మందికే. కార్డులిచ్చారు. రాష్ట్రంలో

మిగతా 2వ పేజీలో...

# క్లస్టర్ వ్యవస్థకు కొత్తరూపు

అమరావతి, : గ్రామ పంచాయతీల వ్యవస్థ బలోపేతానికి ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ శ్రీకారం చుట్టారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో గ్రామ పంచాయతీలను స్వయం సమృద్ధి సంస్థలుగా తీర్చిదిద్దడానికి చర్యలు ప్రారంభించారు. గతంలో గ్రామ పంచాయతీలను ఆదాయపరంగా గ్రేడ్లుగా విభజించారు. ఆ విధానం వల్ల అధిక జనాభా కలిగిన గ్రామ పంచాయతీలకు పలు అంశాలల్లో నష్టం వాటిల్లుతోంది. దీంతో సిబ్బంది సర్దుబాటు అసంబద్ధంగా ఉందని గమనించిన ఉపముఖ్యమంత్రి.. గ్రామ పంచాయతీలను ఆదాయపరంగానే కాకుండా జనాభాను కూడా దృష్టిలో ఉంచుకుని పంచాయతీల గ్రేడ్లను పునర్యవస్థీకరించాలని నిర్ణయించారు. దానిపై అధ్యయనం కోసం ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు చేశారు. ఈ కమిటీ ఇచ్చే సిఫారసులను దృష్టిలో ఉంచుకుని గ్రేడ్‌లను పునర్వ్యస్థీకరిస్తారు. ఆ గ్రేడ్‌ల ఆధారంగా సిబ్బందిని నియమిస్తారు. పంచాయతీరాజ్‌శాఖ నుంచి నలుగురు అధికారులతో కమిటీ ఏర్పాటు చేయనున్నారు. జిల్లా యూనిట్‌గా 26 జిల్లాల్లో ఉన్న పంచాయతీల ఆదాయం, జనాభాను ప్రాతిపదికగా తీసుకుని జిల్లా కలెక్టర్లు ఇచ్చే నివేదికలను రాష్ట్ర కమిటీ పరిశీలించిన తర్వాత పంచాయతీల క్లస్టర్ గ్రేడ్లను ప్రభుత్వానికి నివేదిస్తుంది.

# రైతు ఆత్మహత్యలపై అధ్యయన కమిటీ

(మొదటి పేజీ తరువాయి)

చేసి రాష్ట్ర ప్రభుత్వానికి, వ్యవసాయశాఖ మంత్రికి, బీఆర్ఎస అధినేత కేసీఆర్‌కు నివేదికను అందజేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ నిర్లక్ష్య పాలనలో ఆత్మహత్యలు విపరీతంగా పెరిగిపోయాయని ఇప్పటికే 400 మందికి పైగా రైతులు ఆత్మహత్య చేసుకోవడం ఆందోళనకరమన్నారు. వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి దిశానిర్దేశం చ్టేసలా ప్రధాన ప్రతిపక్షంగా తమ వంతు పాత్ర పోషించాలన్న సదుద్దేశంతోనే ఈ కమిటీని ఏర్పాటు చేసినట్లు కేటీఆర్ వెల్లడించారు. ఇచ్చిన హామీలపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎక్కడికక్కడ ప్రశ్నిస్తూ.. రేవంత్‌రెడ్డికి చుక్కలు చూపించాలని, ఒక కార్మికునికి కష్టం వేస్త అందరూ కలిసి ఉద్యమించాలని కార్మికవర్గానికి పిలుపునిచ్చారు. తెలంగాణభవన్‌లో బీఆర్ఎస్ కార్మిక విభాగం క్యాలెండర్ ఆవిష్కరణ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. క్యాలెండర్‌ను తేదీలు మారేదిగా కాకుండా.. పోరాటాలు చ్టేసలా విధంగా ఉపయోగించాలన్నారు. మే 1 కార్మిక దినోత్సవం వరకు ప్రభుత్వం తమహామీలు అమలు చేసేలా 15 రోజులకో కార్యక్రమాన్ని రూపకల్పన చేసుకొని ఉద్యమించాలని సూచించారు.


# అమెరికాలో తెలుగు యువకుడి హత్య



నల్లగొండ, అమెరికాలో ఉన్నత చదువు పూర్తిచేసుకున్న కుమారుడు, త్వరలో మంచి కొలువు సాధించి, కుటుంబానికి వెన్నుదన్నుగా ఉంటాడని ఆశించిన ఆ తల్లిదండ్రులకు దిగ్భ్రాంతికరమైన వార్త చెవినపడింది! తమ కుమారుడు ఇక లేడని.. దేశం కాని దేశంలో దుండగుడి కాల్పులకు ప్రాణాలొదిలాడని తెలియడంతో కంటికిమంటికీ ధారగా రోదిస్తున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లా చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం గ్రామానికి చెందిన చంద్రమౌళి కుటుంబం నల్లగొండ తిరుమలనగర్ కాలనీలో స్థిరపడింది. ఐదేళ్ల క్రితం చంద్రమౌళి, జీవనోపాధి కోసంతన కుటుంబంతో కలిసి హైదరాబాద్ వచ్చి క్యాబ్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఆయనకు రవితేజతో పాటు కూతురు ఉంది. రవితేజ(27) హైదరాబాద్‌లో బీటెక్ చేశాడు. తనకున్న భూమినంతా విక్రయించి కుమారుడిని 2022లో కుమార్తెను 2023లో ఎంఎస్ చదివేందుకు అమెరికా పంపాడు. రవితేజ అక్కడ మాస్టర్స్ పూర్తిచేసి ఉద్యోగాన్వేషణలో ఉన్నాడు. తాత్కాలికంగా ఓ చైనీస్ రెస్టారెంట్‌లో ఫుడ్ డెలివరీ బాయ్‌గా పనిచేస్తున్నాడు. భారత కాలమాన ప్రకారం ఆదివారం తెల్లవారుజామున 5:30 గంటలకు ఫుడ్ డెలివరీ చేసేందుకు కారులో ఓ కస్టమర్ ఇంటికి వెళ్లాడు. ఇద్దరు దుండగులు రవితేజపై కాల్పులు జరిపి, ఆయన కారును అపహరించుకుపోయారు. ఇక్కడ తెల్లవారుజామునే లేచి ఉదయం నడకలో ఉన్న రవితేజ తండ్రి చంద్రమౌళికి అమెరికాలోని సమీపబంధువు నుంచి ఫోనొచ్చింది. అమెరికాలో దుండగుల కాల్పులకు రవితేజ చేతులకు బుల్లెట్ గాయాలయ్యాయని, ఏ ప్రమాదం లేదని చెప్పాడు. అయితే, కొద్దిసేపటికే జరిగిన ఘోరం ఆయనకు తెలిసిపోయింది. 'ఎన్నో కలలతో అమెరికా వెళ్లిన మా కుమారుడు, విగతజీవిగా వస్తాడని అనుకోలేదు. ఈ విషాదాన్ని మా గుండెలు తట్టుకుంటాయా? మాకు ఇక దిక్కెవరు?' అంటూ సువర్ణ-చంద్రమౌళి దంపతులు రోదించారు.

# సిగ్గుండాలె..దుర్మార్గపు మాటలొద్దు

(మొదటి పేజీ తరువాయి)



90 లక్షల రేషన్ కార్డులుంటే అందులో సభ్యులు 2.81 కోట్లమంది ఉన్నారు. కొత్తగా రేషన్ కార్డుల జారీ, పాత కార్డుల్లో సభ్యుల చేరికతో రాష్ట్రంలో 40లక్షల మందికి మేలు జరుగుతుందని భావిస్తున్నాం. దీనివల్ల ఏటా రూ.11వేల కోట్ల భారం పడే అవకాశం ఉన్నా ఈ నిర్ణయం తీసుకున్నాం” అని ప్రకటించారు. సచివాలయంలో మంత్రి పొన్నంతో కలిసి ఆయన చిట్‌చాట్‌గా మాట్లాడారు. 26వ తేదీన రేషన్ కార్డుల జారీ ఉంటుందని, అర్హులందరికీ కార్డులు ఇచ్చే దాకా నిరంతరంగా ఇది కొనసాగుతుందని పేర్కొన్నారు. దేశంలో ప్రజాపంపిణీ వ్యవస్థ(పీడీఎస్) ద్వారా సన్న బియ్యం ఇచ్చే రాష్ట్రంగా తెలంగాణ నిలవనుందని ఉత్తమ్ చెప్పారు. సమాజానికి, రాష్ట్రానికి మంచి జరిగే కార్యక్రమం చేపడితే పిచ్చి పిచ్చి విమర్శలేంటని, అసలు మీకు సిగ్గుందా అని ఉత్తమ్ మండిపడ్డారు. రేషన్ కార్డుల వివరాల పరిశీలనకు సామాజిక ఆర్థిక సర్వే ఆధారంగా వివరాలు తీసుకుంటున్నామని మంత్రి ఉత్తమ్ తెలిపారు. కొత్తగా ప్రజాపాలన సేవా కేంద్రాల్లో, గ్రామ సభలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, అర్హులందరికీ రేషన్‌కార్డులు జారీ చేస్తామన్నారు. కాగా, కృష్ణా జలాలను రాష్ట్రాల వారీగా పంచాలని తీర్పు వస్తే... అందులో కూడా వారి పాత్ర ఉందని ప్రచారం చేసుకుంటున్నారని మంత్రి ఉత్తమ్ మండిపడ్డారు. ఉమ్మడి ఏపీకి 811 టీఎంసీల కృష్ణా జలాలు బచావత్ ట్రైబ్యునల్ కేటాయిస్తే... రాష్ట్ర అవతరణ అనంతరం 2015లో తమకు 299 టీఎంసీలు చాలని అంగీకారం తెలుపుతూ కేసీఆర్, హరీశ్‌రావు సంతకాలు చేయలేదా...? అని ప్రశ్నించారు.

## ఉద్యోగుల స్వంతకాలను పోజరి చేస్తున్న...”

# వైస్ ఛాన్సర్ గోపాల్”...?

ఆ కమిటీలో అసిస్టెంట్ కంప్ట్రోలర్, రీజినల్ అకౌంట్స్ ఆఫీస్(రాయలసీమ రీజియన్), తిరుపతి వారిని తొలగిస్తూ సూపరింటెండెంట్ పోస్ట్ నందు ఫుల్ అడిషనల్ ఛార్జ్ లో ఉన్న ఒక సీనియర్ గుమస్తాను నియమిస్తూ డైరెక్టర్ అఫ్ రీసెర్చ్ మరియు డీన్ అఫ్ హార్టికల్చర్ నుండి ఉత్తర్వులు ఇస్తున్నారు కానీ ఆంధ్ర జోన్ పరిధిలోని కళాశాలల్లో, పరిశోధన స్థానాల్లో మరియు కె.వి.కె. లలో ఆ జోన్ కు సంబందించిన అసిస్టెంట్ కంప్ట్రోలర్ ను నియమిస్తున్నారు.నిబంధనల ప్రకారం టెండర్ ఓపెనింగ్ మరియు వేలం నిర్వహణకు సంబంధించిన కమిటీలలో కేవలం అధికారి స్థాయి వారిని మాత్రమే నియమించాలని నిభందనలు స్పష్టం చేస్తున్నాయి మరియు ఫైనాన్స్ /అకౌంట్స్ ఆఫీసర్ ను నియమించడం తప్పనిసరి కనుక సంబంధిత జోన్ కు సంబందించిన అసిస్టెంట్ కంప్ట్రోలర్ (ప్రే ఆడిట్) ను నియమించాలి. వై ఎస్ ఆర్ హార్టికల్చరల్ యూనివర్సిటీకి మాతృసంస్థ అయిన ఆచార్య ఎన్ జి రంగా అగ్రికల్చర్ యూనివర్సిటీ మరియు ఆచార్య ఎన్ జి రంగా అగ్రికల్చర్ యూనివర్సిటీ నుండి విభజించబడిన ఎస్.వి. వెటరినరీ యూనివర్సిటీ ఇప్పటికీ అసిస్టెంట్ కంప్ట్రోలర్ను టెండర్ మరియు ఆక్షన్ కమిటీలో మెంబర్ గా నియమిస్తున్నాయి. అలాగే ప్రస్తుత ఇంచార్జి వైస్ ఛాన్సలర్ ఛార్జ్ తీసుకునే వరకు కూడా వై.ఎస్.ఆర్. హార్టికల్చరల్ యూనివర్సిటీ కూడా అదే విధానాన్ని అనుసరిస్తుంది.అంతేగాక నిబంధనలకు పూర్తి విరుద్ధమైన పద్దతిలో కమిటీలు నియమిస్తూ ఇష్టానుసరం నిర్ణయాలు తీసుకుంటు నిభందనలు టెండర్ కమిటీలలో మరియు వేలం కమిటీలలో అకౌంట్స్ డిపార్ట్మెంట్ నుండి ఆఫీసర్ స్థాయి అధికారికి తక్కువ కాకుండా నియమించాలని స్పష్టంగా ఉన్నప్పటికీ... అడ్డుగోలుగా తనకు అనుకూలమైన వారిని క్రింది స్థాయి అనగా క్లారికల్ సిబ్బందిని టెండర్ కమిటీలలో వేలం కమిటీలలో మెంబర్ గా నియమిస్తూ ఉత్తరువులు ఇవ్వడం... నిబంధనలకు పూర్తి విరుద్ధమని తన ఇస్టారీతినా చేసే అధికారం వైస్ ఛాన్సలర్ కు ఎక్కడిదని.. ఉద్యోగులు నిలదీసి తున్నారు. ప్రస్తుత ఇంచార్జి వైస్ ఛాన్సలర్... వైస్ ఛాన్సలర్ గా ఛార్జ్ తీసుకోక ముందు, కాలేజ్ అఫ్ హార్టికల్చర్, అనంతరాజుపేట నందు అసోసియేట్ డీన్ గా చేస్తున్నప్పుడు (11-8-2022 నుండి 14-8-2024 వరకు) అసిస్టెంట్ కంప్ట్రోలర్ గా ఉన్న ఎస్ అహ్మద్ బాష అనేక టెండర్ ఓపెనింగ్ మరియు వేలం వెయ్యడానికి ఫైనాన్స్ /అకౌంట్స్ నుండి కమిటీ మెంబర్ గా పాల్గొనడం జరిగింది..!! ప్రతీ ఏడాది వార్షిక ఖాతాల ధృవీకరణ నిర్వహించి, ఆ సమయాలలో అనంతరాజుపేట కళాశాలలో అనేక అవకతవకలు మరియు అక్రమాలపైన అభ్యంతరాలు చెప్పడం జరిగిందని తెలిసింది.. గోపాల్ వైస్ ఛాన్సలర్ గా నియమించబడే కొద్దిరోజుల క్రితం 2024 జులై నెలలో కూడా పాత వస్తువులు వేలం వేసే పక్రియలో కనీసం వేలం నోటీసు కూడా ఇవ్వకుండా అక్రమ పద్దతిలో వేలం నిర్వహించడం పైన అభ్యంతరం తెలియజేసారని... అయిన కమిటీకి చైర్మన్ గా వ్యవహరించిన ప్రస్తుత వైస్ ఛాన్సలర్ అప్పటి అసోసియేట్ డీన్ గోపాల్ వేలం నిర్వహించారని తెలిసింది. గతంలో అలాంటివి అనేకం జరిగినట్లు అప్పటి యూనివర్సిటీ డీన్ మరియు వైస్ ఛాన్సలర్ గారికి ఫిర్యాదు చెయ్యగా అప్పటి వైస్ ఛాన్సలర్ జానకిరామ్ గారి ఆదేశాల మేరకు గోపాల్ కు సంజాయిషీ కోరగా, తప్పుడు సమాచారంతో సమాజాయిషీ ఇవ్వడంతోపాటు.. కళాశాల నాన్ టీచింగ్ ఉద్యోగులు గతంలో సర్క్యులర్ చూసినట్లు సంతకాలు పెట్టిన లిస్టును గోపాల్ అసిస్టెంట్ కంప్ట్రోలర్ తమ కళాశాల బిల్లులు మరియు ఉద్యోగుల టి ఏ బిల్లులు వాపసు చేస్తున్నారని నిరాధార మైన ఆరోపణలు చేస్తూ జతచేసారని విచారణ సమయంలో లిస్టు ను పరిశీలించిన నాన్ టీచింగ్ ఉద్యోగులు అసిస్టెంట్ కంప్ట్రోలర్ కు ఫిర్యాదు చేశారు. నాన్ టీచింగ్ ఉద్యోగుల రాష్ట్ర సంఘం నుండి కూడా అప్పటి వైస్ ఛాన్సలర్ కు గోపాల్ అవకతవకల పైన ఫిర్యాదు చెయ్యడంతో అప్పటి వైస్ ఛాన్సర్ గోపాల్ పై పూర్తిస్థాయి విచారణకు ఆదేశించారు. కానీ ఆ విచారణ కమిటీని గోపాల్ ప్రభావితం చేసి ఎలాంటి రికార్డ్స్ పరిశీలించకుండా...!! ఎంక్వయిరీని తప్పుదోవ పట్టించారు.. ఆ ప్రయత్నంలో భాగంగా లోతుగా విచారణ చేయాల్సిందిపోయి, కమిటీ నిరాధరమైన విషయాలపైన ప్రశ్న-జవాబు పత్రాలతో విచారణ ముగించారు. కానీ విచారణలో భాగంగా అసిస్టెంట్ కంప్ట్రోలర్ పూర్తి రిఫరెన్సెస్ తో కమిటీ చైర్మన్ కు వైస్ ఛాన్సలర్ కు రిపోర్ట్ ఇవ్వడం జరిగింది... కానీ 6 మంది ఉన్నత స్థాయి అధికారులతో నియమించబడిన విచారణ కమిటీకి గోపాల్ సహకరిచలేదని విశ్వాసనీయ సమాచారం..?? మరియు విచారణ కమిటీ నివేదికను అప్పటి వైస్ ఛాన్సలర్ కి అందజేయలేదని తెలిసింది. ఒక ఉన్నతస్థాయి అధికారి అయ్యుండి యూనివర్సిటీ రిజిస్ట్రార్ గా చేసివచ్చి ఉద్యోగుల సంతకాలను తమ ప్రయోజనాల కోసం వాడుకోవడం చట్టరిత్య నేరమని ఉద్యోగులతో పాటు నాన్ టీచింగ్ ఉద్యోగుల సంఘం ఆరోపిస్తుంది. అంతేగాక గోపాల్ చర్యలపైన రాయలసీమ జోన్ కు అసిస్టెంట్ కంప్ట్రోలర్ గా చేసిన షేక్ అహమ్మద్ బాషా న్యాయం కోసం కోర్టుకు ఆశ్రయిస్తున్నట్లు తెలిసింది...??అంతేగాక యూనివర్సిటీలో కొందరు అధికారులు వారి ఇష్టారాజ్యంగా వ్యవహారిస్తున్నారని మేం ఏం చేసినా అడిగేవారు ఎవరని/ ధోరణిలో ఉన్నారని తెలిసింది. వారికి నచ్చితే ఒకవిధంగా / నచ్చకుంటే ఇంకొవిధంగా.. ప్రవర్తిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధమైనా వారికి నచ్చినట్లు వినే అధికారులను చేర్చుకొని నిజాయితీగా ఉండే అధికారులను పక్కన పెడుతున్నారు. ముఖ్యంగా నాన్ టీచింగ్ అధికారులకు ఉండే అధికారాలను బలహీన పరుస్తూ చాలా హీనంగా చూస్తున్నారు. నాన్ టీచింగ్ అధికారులు ఎవరైనా సిన్సియర్ గా నిబంధనలను అనుసరించినా నిబంధనలకు విరుద్ధమైన వాటిని ప్రశ్నించినా వారి పైన ఒత్తిడి చేస్తున్నారని అప్పటికి వినకుంటే బదిలీ చేస్తున్నారని తెలిసింది. అంతేగాక నిబంధనలకు వ్యతిరేకమైన దస్త్రాలను నాన్ టీచింగ్ అధికారులకు పంపకుండానే అప్రూవల్ చేసుకుంటున్నారని తెలిసింది. నియమనిబంధనలను పూర్తిగా తుంగలో తొక్కుతున్నారు అని తెలిసింది... మరి అలా చేసుకునే అధికారం వాళ్లకు ఉందా. ప్రభుత్వ శాఖలో నిబంధనలకు వ్యతిరేకంగా ఏ చిన్న తప్పు జరిగిన ప్రభుత్వం దృష్టికి వెళ్తే కఠిన చర్యలు తీసుకుంటున్నారు... మరి యూనివర్సిటీలకు అది వర్తించదా? అని యూనివర్సిటీ ఉద్యోగులు ప్రశ్నిస్తున్నారు...? దీని పైన ప్రభుత్వ అధికారులు స్పందించాలని అధికార దుర్వినియోగని పాల్పడిన ప్రస్తుత వైస్ ఛాన్సలర్ గోపాల్ పైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు...

# స్వర్ణయుగం మొదలైంది

(మొదటి పేజీ తరువాయి)

వెళ్లారు. జో బైడెన్ దంపతులు వీరికి స్వాగతం పలికి, అభినందనలు తెలిపారు. తేనీటి విందు తర్వాత అంతా కలిసి క్యాపిటల్‌కు బయలుదేరారు. యూఎస్ క్యాపిటల్ లోపల జరిగిన ఈ కార్యక్రమానికి మాజీ అధ్యక్షులు జో బైడెన్, బిల్ క్లింటన్, జార్జ్ బుష్, బరాక్ ఒబామా, మాజీ ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ హాజరయ్యారు. ట్రంప్ కుటుంబసభ్యులు, ట్రంప్ కీలక మద్దతుదారులు, వ్యాపార, టెక్ ప్రముఖులు ఎలాన్ మస్క్, జెఫ్ బెజోస్, మార్క్ జుకెర్‌బర్గ్, టిమ్ కుక్, సుందర్ పిచాయ్, టిక్‌టాక్ అధినేత షౌ చూ, వివిధ దేశాల ప్రతినిధులు సైతం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. డొనాల్డ్ ట్రంప్‌నకు శుభాకాంక్షలు తెలుపుతూ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ లేఖ రాశారు. ట్రంప్ ప్రమాణస్వీకార కార్యక్రమానికి భారత్ తరపున హాజరైన ఎస్ జైశంకర్ ఈ లేఖను ట్రంప్‌నకు అందించారు. సాధారణంగా అధ్యక్షుడి ప్రమాణస్వీకారం యూఎస్ క్యాపిటల్‌లోని వెస్ట్ లాన్‌లో జరగాలి. ఇక్కడ ట్రంప్ ప్రమాణస్వీకారానికి ఏర్పాట్లు కూడా జరిగాయి. 2.20 లక్షల టికెట్లను సైతం ప్రజలకు పంపిణీ చేశారు. అయితే, భారీగా మంచు కురుస్తున్నందున వేదికను క్యాపిటల్ లోపలి రొటుండాకు మార్చారు. దీంతో ట్రంప్ ప్రమాణస్వీకారానికి దాదాపు 600 మంది మాత్రమే హాజరయ్యారు. గత 40 ఏండ్లలో ఇలా క్యాపిటల్ లోపల అధ్యక్షుడు ప్రమాణస్వీకారం చేయడం ఇదే మొదటిసారి. ట్రంప్ ప్రమాణస్వీకార కార్యక్రమానికి భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. వాషింగ్టన్‌లో ఏకంగా 25 వేల భద్రతా సిబ్బందిని మోహరించారు. భద్రతా చర్యల్లో భాగంగా 48.2 కిలోమీటర్ల ఫెన్సింగ్‌ను ఏర్పాటు చేశారు. పోటోమాక్ నదిలో 25 కోస్ట్‌గార్డ్ ఓడలతో పెట్రోలింగ్ నిర్వహించారు. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ తెలుగింటి అల్లుడు కావడం విశేషం. ఆయన భార్య ఉషా చిలుకూరి వాన్స్ తెలుగువారు. ఆమె తల్లిదండ్రులు క్రిష్, లక్ష్మి చిలుకూరి ఆంధ్రప్రదేశ్ నుంచి అమెరికాకు వెళ్లి స్థిరపడ్డారు. అమెరికాలోని శాన్‌డియాగోలో ఉష జన్మించారు. యేల్ లా స్కూల్ నుంచి లా డిగ్రీ పూర్తి చేశారు. లా చదివే రోజుల్లోనే జేడీ వాన్స్‌తో ఆమెకు ఏర్పడిన పరిచయం ప్రేమగా మారింది. 2014లో హిందూ, క్రైస్తవ సంప్రదాయాల ప్రకారం కెంటకీలో వీరి వివాహం జరిగింది.

# దమ్ముంటే 5 ఏళ్ల జగన్ పాలనపై విచారణ జరిపించండి

## అమిత్ షా వ్యాఖ్యలకు ఊసరవెల్లి సైతం సిగ్గుపడుతుంది

## జగన్ పాలన విపత్తు అయితే ఐదేళ్లూ ఎందుకు ఉపేక్షించారు?

## పోలవరం రివర్స్ టెండరింగ్‌పై ఏనాడైనా మాట్లాడారా?

## ఉక్కుకు ఆర్థిక ప్యాకేజీ ఉద్ధరణ కాదు: షర్మిల


అమరావతి 'దమ్ముంటే గత ఐదేళ్ల వైసీపీ పాలనపై వెంటనే కేంద్ర దర్యాప్తు సంస్థలతో విచారణ జరిపించాలి' అని కేంద్ర హెూం మంత్రి అమిత్ షాను పీసీసీ అధ్యక్షురాలు షర్మిల డిమాండ్ చేశారు. 'వైసీపీ పాలన ఓ విపత్తు' అంటూ అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై మండిపడుతూ షర్మిల ఎక్స్‌లో స్పందించారు. “అమిత్ షా వ్యాఖ్యలు చూస్తుంటే ఊసరవెల్లి సైతం సిగ్గుపడుతుంది. ఐదేళ్లలో విధ్వంసం జరుగుతుంటే... ఢిల్లీలో కూర్చొని వేడుక చూశారా? ఆ ఐదేళ్లూ కేంద్రంలో ఉన్నది మీరే కదా? రివర్స్ టెండరింగ్ పేరుతో పోలవరం పనులు ఆపితే అడిగారా? రాజధాని లేని రాష్ట్రంగా ఐదేళ్లు పాలన చేస్తుంటే కేంద్రానికి కనిపించలేదా? రూ.10 లక్షల కోట్లు అప్పులు చేస్తుంటే విధ్వంసం జరుగుతున్నట్లు అనిపించలేదా? సొంత బాబాయి హత్య కేసులో ఢిల్లీ స్థాయిలో న్యాయం కోసం పోరాటం చేస్తుంటే కేంద్ర హెూంమంత్రిగా మౌనంగా ఎందుకు ఉన్నారు? భరీ స్థాయిలో అవినీతి జరుగుతుంటే ఒక్కటైనా బయటపెట్టారా? ఐదేళ్లపాటు జగన్ మీకు దత్తపుత్రుడు. ఆడించినట్లు ఆడే తోలు బొమ్మ. పార్లమెంటులో మీ బిల్లులకు మద్దతు పలికే రబ్బర్ స్టాంపు. రాష్ట్రంలో సహజ వనరులను 'మోదానీ'కి దొచిపెట్టే ఏజెంట్. మీ ఇష్టారాజ్యంగా ఐదేళ్లు వాడుకొని, రాష్ట్ర సంపదను దోచుకొని, ఇప్పుడు విధ్వంసం జరిగిందని మొసలి కన్నీరు కార్చితే నమ్మే అమాయకులు రాష్ట్ర ప్రజలు కారు. 2019-24 మధ్య జరిగిన విధ్వంసానికి కర్త జగన్ అయితే... కర్మ, క్రియ బీజేపీ ప్రభుత్వమే. విభజన హామీలు నెరవేర్చకుండా మోసం చేసి అండగా ఉంటాం, రూ.3 లక్షల కోట్లు ఇస్తాం, పూర్వ వైభవం తెస్తామనే మీ మాటలు మరో మోసానికి నిదర్శనం. రూ.11,440 కోట్లు ఆర్థిక ప్యాకేజీ ఇచ్చినంత మాత్రాన విశాఖ ఉక్కును ఉద్ధరించినట్లు కాదు. విశాఖ ఉక్కును సెయిల్‌లో విలీనం చేసి, సొంత గనులు కేటాయించడమే అసలైన పరిష్కారం' అని షర్మిల వ్యాఖ్యానించారు.



# శాసన సభల పని దినాలు పెరగాలి



అమరావతి, శాసన వ్యవస్థలోని ఆర్థిక, పాలనా వ్యవహారాల్లో కార్యనిర్వాహక వ్యవస్థ జోక్యం చేసుకోవడం రాజ్యాంగ మౌళిక సూత్రాన్ని ఉల్లంఘించడమేనని స్పీకర్ అయ్యన్నపాత్రుడు అన్నారు. 'రాజ్యాంగ విలువలను సుసంపన్నం చేయడంలో చట్టసభల పాత్ర' అనే అంశంపై పట్నాలో జరిగిన 85వ అఖిల భారత సభాపతుల మహాసభలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రసంగించారు. దీనిపై సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. శాసనసభ పని దినాలు తగ్గితే ప్రజాస్వామ్యం బలహీనమవుతుందని, ఏడాదిలో కనీసం 75 రోజులు సమావేశాలు జరుపుకోవాలన్నారు. ఇందుకోసం అవసరమైతే రాజ్యాంగాన్ని సవరణ చేయాలన్నారు. చట్టసభలకు కొత్తగా ఎన్నికైన వారికి అవగాహన తరగతులు నిర్వహించాలన్నారు.




## ఎం ఈ వో గా బాధ్యతలు చేపట్టిన ఏ కోదండ నాయుడు

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ జనవరి 20 జనసముద్రం న్యూస్ రైల్వే కోడూరు మండల విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టినటువంటి శ్రీ ఏ కోదండ నాయుడు... విక్టరీ హై స్కూల్ కరస్పాండెంట్ మరియు రాష్ట్ర ప్రైవేటు పాఠశాల వైస్ ప్రెసిడెంట్ అయినటువంటి శ్రీ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ రామకృష్ణారెడ్డి మరియు ధరణి స్కూల్ కరస్పాండ్ శ్రీ సుకుమార్ సార్ తో కలిసి శాలువా మరి మెమెంటోతో సత్కరించటం జరిగింది. ఈ కార్యక్రమంలోమండల 2 వ విద్యాశాఖ అధికారి సుందర్ బాబ్జి కూడా పాల్గొనడం జరిగింది..



## కరెంట్ షార్ట్ సర్క్యూట్ తో షాపులు కోల్పోయిన వారికి రాష్ట్ర టైలర్స్ రచ్చబండ తరుపున 25వేల రూపాయలు అందజేత

(జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా గోపాలపురం నియోజకవర్గం ప్రతినిధి)ద్వారకాతిరుమల, జనవరి 20:విజయవాడ రామవరప్పాడు లో రెండు టైలర్ షాపులుషార్ట్ సర్క్యూట్ వల్ల పూర్తిగా దగ్ధమయ్యాయి. షాపులు కోల్పోయినిరాశయులుగా ఉన్న వారికి ధైర్యం తెలిపి తమవంతుగా రాష్ట్ర టైలర్స్ అందరూ తమ వంతు సహాయంగా 25 వేల రూపాయలు టైలర్స్ రచ్చబండ ద్వారా బాధితకుటుంబాలకు అందజేశారు.ఈ కార్యక్రమానికి.పోగుల మల్లికార్జునరావు రాష్ట్ర అధ్యక్షులు.బందారు నాగ సుబ్రహ్మణ్యం,కోట్ మేకర్ దుర్గారావు, దొడ్డి నాగేశ్వరరావు,నేలటూరి సత్యనారాయణ . మాట్లాడుతూ.రాష్ట్రటైలర్స్ రచ్చబండ యూనియన్ గ్రూపులో ఉన్న టైలర్స్ కుటుంబ సభ్యులందరూ తమ కుటుంబ సభ్యులతో సమానమని ద్వారకాతిరుమల లో టైలరింగ్ చేస్తున్నాం విజయవాడలో ఆపద వాటిల్లింది మనకెందుకులే అని అనుకునే వాళ్ళం కాదని రాష్ట్ర టైలర్స్ సంఘంలో ఏ ఒక్కరికి ఆపద వాటిల్లిన చూస్తూ ఉండలేమని తమకున్న తగినంతలో సహసర టైలర్స్ కుసహాయం చేస్తూ ఉంటామని అలాగే రాష్ట్రం నలుమూలల ఉన్న ప్రతి ఒక్క టైలర్ కుటుంబీకులు స్పందించాలని తమ వంతుగా సహాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో. విజయవాడ టైలర్స్ ,ద్వారకా తిరుమల టైలర్స్ సోదర సోదరీమణులందరూ పాల్గొన్నారు.




## మాచర్ల ఎస్కే బిఆర్ కాలేజీ లో జరుగునున్న మరో ఉద్యోగ మేళా.

జనసముద్రంన్యూస్, జనవరి 20, మాచర్ల.

డిపార్ట్మెంట్ ఆఫ్ స్కిల్స్ డెవలప్మెంట్ అండ్ ట్రైనింగ్ వారి అధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ , ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ మరియు సీడాప్ అధ్వర్యంలో పల్నాడు జిల్లా మాచర్ల లో మరో ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు, ఈ మేళాలో ప్రతిష్ఠాత్మక 4 కంపెనీలు పాల్గొననున్నాయి. తేదీ: 21-01-2025 (మంగళవారంసమయం: ఉదయం 9:00 నుండి సాయంత్రం 4:00 వరకుస్థలం: , ఎస్.కే.బి.ఆర్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల,మాచర్ల నిర్వాహకులు: ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ జీతం: ?14,500 - ?35,000 వరకుఅర్హతలు: ఇంటర్, డిగ్రీ, బీటెక్, ఫార్మసీ తదితర విద్యార్థులు అర్హులు.వయస్సు: 18 నుండి 35 సంవత్సరాలు.అభ్యర్థులు తమ ఆధార్ కార్డ్, ఫోటో మరియు విద్యా ధ్రువపత్రాలతో హాజరు కావాలి.



## తెలుగుదనానికి ప్రతిరూపం అన్న ఎన్టీఆర్ : టీడీపీ నేతలు

జనసముద్రంన్యూస్, జనవరి 20, కారంపూడి.

తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి దివంగత అన్న నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి ని కారంపూడి పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద, ఇందిరా గాంధీ బొమ్మ సెంటర్ లో శనివారం నిర్వహించారు. మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఆదేశాలు మేరకు జరిగిన ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని ఎన్.టి.ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం స్థానిక సెంటర్ వద్ద ఉన్న ఎన్.టి.ఆర్ విగ్రహం వద్దకు వెళ్ళి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా టీడీపీ నేతలు మాట్లాడుతూ రాష్ట్రానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఫించను పథకాన్ని తీసుకువచ్చిన మొట్టమొదటి ముఖ్యమంత్రి ఎన్.టి.ఆర్ అన్నారు. 'సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు' అని ఎన్.టి.ఆర్ విశ్వసించిన సిద్ధాంతాన్ని ప్రతీ ఒక్కరూ పాటించాలన్నారు. ఎన్టీఆర్ అనేది ఒక పేరు కాదు.. ప్రభంజనం. అదొక సంచలనమని అన్నారు. తెలుగువాడి విశ్వరూపం ఎన్టీఆర్ అని కొనియాడారు. సామాజిక న్యాయం, ప్రజాసంక్షేమం అనే సిద్ధాంతాలపై తెలుగుదేశం పార్టీ నిర్మితమైందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పంగులూరి.అంజయ్య ,మాజీ మండల అధ్యక్షులు చప్పిడి రాము, సీనియర్ నాయకుడు మునుగోటి. సత్యం,జిల్లా అధికార ప్రతినిధి గోళ్ళ సురేష్ యాదవ్, బొల్నేడి శ్రీనివాసరావు, కారంపూడి పట్టణ టిడిపి అధ్యక్షుడు కటికల బాలకృష్ణ , తండా మస్తాన్ జానీ, ఎస్ పి ఆర్ కృష్ణ , కర్నా సైదారావు, బాణావత్ బాలు నాయక్, నాగుల నాయక్, తోట నరసింహారావు, కాటంరెడ్డి.నాగలక్ష్మి రెడ్డి, తండా జానీ భాష , తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ నాయకులకి ప్రజలే మౌనం పాటించే రోజు..? ఆ తల్లి ఆవేదన.

**కడప టు రేణిగుంట ఎన్ హెచ్ 716 నేషనల్ హైవే రోడ్డు పైన జరుగుతున్న ప్రమాదాలకి జవాబుదారీ ఎవరు...???**

**నేషనల్ హైవే రోడ్డులో.. పడిన కుంతలు లాంటి బావులను మరమ్మత్తులు చేయడానికి... అధికారులు ఎవరో / రాజకీయ నాయకులు ఎవరో/ తెలియజేయండి అయ్యా..??**

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ జనవరి 20 జన సముద్రం న్యూస్

అన్నమయ్య జిల్లా రాజంపేట పార్లమెంట్ పరిధిలోని ఒంటిమిట్ట నుండి కుక్కలు దొడ్డి వరకు నేషనల్ హైవే 716 రోడ్డు చిన్న చిన్న గుంతలుగా ఉండి మరమ్మత్తులు నోచుకోక బావుల్లాగా తయారవడం ప్రతిరోజు గుంతల తప్పించబోయి వాహనాలు యాక్సిడెంట్లు కావడం రోజుకు ఒకటో రెండో యాక్సిడెంట్లు అవడం అనేక పెద్ద వాహనాలు పంచర్ల కావడం వాహన టైర్లు పగిలిపోవడం జరుగుతున్నాయి కానీ నేషనల్ హైవే ఆర్ అండ్ బి వారు గాని రాజకీయ నాయకులు గానీ పట్టించుకున్న పాపాన పోలేదు ఈమధ్యనే ఉప్పరపల్లి వద్ద ఎంబిబిఎస్ డాక్టర్ యాక్సిడెంట్లో చనిపోవడం జరిగినది... ఎంతమంది చనిపోయిన కూడా ఏ నాయకుడికి గాని అధికారి గాని పట్టి పట్టనట్టు వ్యవహరించడం, జరుగుతున్నది.. ఈ రోడ్డుపైన ఒక రోజుకి కొన్ని వేల వాహనాలు వెళుతుంటాయి అందులో 10% పైనే చెడిపోవడం జరుగుతున్నది, దాదాపుగా ఒక రోజుకి మూడు నాలుగు ఆక్సిడెంట్లు జరుగుతూ.. ఒకరి ప్రాణం పోతుంది... కానీ ఏ నాయకుడు పట్టించుకోలేదు త్వరలోనే ప్రజలు తిరగబడి, రాజకీయ నాయకులు యొక్క బ్యానర్లు రోడ్డుపైనున్న గుంతల వద్ద ఏర్పాటు చేస్తామని, ప్రజలు మొక్కకంఠంతో చెప్పడం జరుగుతుంది.. జనసేన కార్యకర్తలు మరియు బిజెపి కార్యకర్తలు నాయకులు మరియు అన్ని పార్టీల కార్యకర్తలు చెప్పుకుంటూ వస్తున్నారు, ఏ నాయకులు ఫోటోలు.. బ్యానర్ల రూపంలో గుంతల వద్ద తగిలిస్తారో ఉన్న నాయకులకు అర్థంకాక తలలు గోక్కోవడం గమనరహం...!! రాజకీయ నాయకులు మంటూ ఫోటోలు ఫోజులిచ్చుకోవడమే తప్ప ఇప్పటివరకు రాజంపేట పార్లమెంటు పరిధిలో నియోజకవర్గాల్లో ఏ పని జరగలేదంటూ ప్రజలు, గుసగుసలు పడటం గమనారహం... ఇప్పటికైనా తెలుసుకొని ప్రజలకు మేలు చేసే ప్రజలు కోసం ఉపయోగపడే పనులు చేపట్టాలని అన్ని పార్టీల కార్యకర్తలు, ప్రజలు, విద్యావేత్త, వాహనదారులు, లారీ అసోసియేషన్ లీడర్లు, ఓనర్లు, మరియు ప్రజలు కోరుకుంటున్నారని చెప్పుకొస్తున్నారు.. వివరాల్లోకి వెళితే:-కుక్కలు దొడ్డి వద్ద జరిగిన యాక్సిడెంట్ లొ ముగ్గురు మరణించడం జరిగినది. వారు హైదరాబాద్ చెందిన వ్యక్తులుగా తెలియజేశారు సందీప్ సా



46 సం,, అంజలీదేవి 40 సం,, పిల్లలు.. "తొమ్మిది సం,, పాప చనిపోయింది" .. ఆరు సం,, పాపకి కాళ్లు విరిగిపోయాయి ఐదు సం,, బాబుకి గాయాలయ్యాయి వాళ్ళ స్నేహితుడు గాయాలతో బయటపడ్డాడు.. ఒక కుటుంబం మొత్తము నరకయాతన పడుతూ ఆవేదంతో వ్యక్తం చేస్తూ.. రాజకీయ నాయకులకి చెప్పుకొస్తున్న మాటలు ఇవి..!!పిండాలు కాకులు తినాలి..!! మనుషులు తినకూడదు..!! మాకు కడుపు కోత పెట్టకండి అయ్యా..

# వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేద్దాం

## శిబ్యాల గ్రామ వైఎస్ఆర్ సిపినాయకులు, కార్యకర్తల తో మమేకమైన వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి

రాయచోటి- జనవరి, జనసముద్రం న్యూస్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని కలసి కట్టుగా బలోపేతం చేద్దామని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి కోరారు.రాయచోటి మండలం శిబ్యాల గ్రామం రెడ్డివారిపల్లె లో సోమవారం వైఎస్ఆర్ సిపి కార్యకర్తలు, నాయకులతో మాజీ ఎంపీపీ పోలు సుబ్బారెడ్డి,వైఎస్ఆర్ సిపి నాయకులు డా సత్య నారాయణ రెడ్డి లతో కలసి శ్రీకాంత్ రెడ్డి మమేక మయ్యారు. కార్యకర్తలు, నాయకులకు ఏకష్టం వచ్చినా తోడుంటానని ఆయన భరోసానిచ్చారు. పార్టీ బలోపేతంపై చర్చించారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కూటమి నాయకులు ఎన్నో హామీలను ఇచ్చి పబ్బం గడుపుకుని అధికారంలోకి వచ్చి ఎనిమిది మాసాలవుతున్నా పెన్షన్ల పెంపు తప్ప ఏఒక్క హామీని నెరవేర్చలేదన్నారు.ప్రతి రైతుకూ పెట్టుబడి నిధి క్రింద రూ 20 వేలు సహాయం చేస్తామని చంద్రబాబు నాయుడు చెప్పారని, ఈ పథకం అమలు చేయక పోవడంతో రైతులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రతి మహిళకు ఆడబిడ్డ నిధి ద్వారా రూ 18 వేలు ఇస్తామని చెప్పి మోసం చేస్తున్నారన్నారు. తల్లికి వందనానికి (అమ్మఒడి) పంగనామాలు పెట్టారన్నారు. నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతికి ఎగనామం పెట్టారని, జాబ్ క్యాలెండర్ మాటే మాట్లాడడం లేదన్నారు.ప్రభుత్వం నుంచి ఏ పథకమూ అందకపోవడం



వల్ల ప్రజలు ఇబ్బందులు పడుచున్నారన్నారు. ట్రూ అప్ చార్జీల పేరుతో విద్యుత్ చార్జీలను పెంచి ప్రజల నడ్డి విరుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసీ బోరెడ్డి నారాయణరెడ్డి, వైఎస్ఆర్ సిపి నాయకులు నాగేశ్వర, సాయినాథ్ రెడ్డి,రాజగోపాల్ రెడ్డి,వెంకటేశ్వర రెడ్డి, దివాన్, రామచంద్ర,రెడ్డి రామ్,రమేష్ రెడ్డి,లక్ష్మిరెడ్డి, రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

## టిడిపి నాయకుడు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి

రాయచోటి, జనవరి 20 , జనసముద్ర న్యూస్ ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్య తీసుకోవడం జరుగుతుందని రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మి ప్రసాద్ రెడ్డి గారు పేర్కొన్నారు. సోమవారం రాయచోటి పట్టణంలోని బిహెచ్ఆర్ ఫంక్షన్ హాల్ నందు రాయచోటి తాలూకా ఉద్యోగుల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని, రాయచోటి తాలూకాలోని ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి దృష్టికి తీసుకెళ్లి రాయచోటి తాలూకాలోని ప్రభుత్వ ఉద్యోగుస్తుల సమస్యలన్నీ పరిష్కారానికి చర్యలు తీసు కోవడం జరుగుతుందన్నారు. రాయచోటి తాలూకాలో ఉద్యోగుల సమస్యలను తెలియజేసి నట్లయితే మంత్రివర్యులు, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాయచోటి తాలూకాలోని ప్రభుత్వ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.



## గుడ్లవల్లేరు మండలంలో అగ్ని ప్రమాద బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. జనవరి. 20.

విపత్కర పరిస్థితిల్లో నష్టపోయిన బాధితులను ఆదుకుంటాం:గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాముగుడ్లవల్లేరు మండలంలో అగ్ని ప్రమాద బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యేనాలుగు బాధిత కుటుంబాలకు నిత్యవసరాలు పంపిణీ....అగ్ని ప్రమాద బాధితులకు అన్ని విధాలుగా అండగా నిలుస్తాం.... కలెక్టర్, మంత్రితో ఫోన్లో మాట్లాడిన ఎమ్మెల్యే రాముగుడ్లవల్లేరు విపత్కర పరిస్థితుల్లో నష్టపోయిన ఆపన్నులకు ప్రభుత్వ పరంగానే కాకుండా, వ్యక్తిగతంగా అన్ని విధాలుగా అండగా ఉంటామని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు.గుడ్లవల్లేరు మండలం వడ్లమన్నాడు గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన నాలుగు బాధిత కుటుంభాలను గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సోమవారం ఉదయం పరామర్శించారు.ఈ సందర్భంగా ప్రమాద కారణాలను రెవిన్యూ అధికారులు ఎమ్మెల్యే రాముకు వివరించారు... అనంతరం ప్రమాదంలో పూర్తిగా దగ్ధమైన రెండు ఇళ్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగాఅగ్ని ప్రమాదంలో నష్టపోయిన నత్త సుబ్బారావు,జంగం నాగేంద్రరావు,జంగం శ్రీనివాసరావు,మాసువరపు రోశయ్య, కుటుంబాలకు ధైర్యం చెప్పిన ఎమ్మెల్యే రాము... వారికి నిత్యవసరాలను



అందచేశారు.బాధితులకు ప్రభుత్వం నుండి అందాల్సిన పరిహారం సత్వరం అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బాలాజీ, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవితో ఫోన్లో మాట్లాడారు.... బాధితులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని ఆయన భరోసా కల్పించారు. ప్రమాదంలో నాలుగు కుటుంబాలు సర్వం కోల్పోవడం బాధాకరమని ఎమ్మెల్యే రాము ఆవేదన వ్యక్తం చేశారు. నాలుగు బాధిత కుటుంబాలకు ప్రభుత్వం నుండి పరిహారం అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే రాము తెలియచేశారు. విపత్కర పరిస్థితుల్లో నష్టపోయిన అపన్నులకు, ప్రభుత్వాలు అందిస్తున్న సహకారానికి తోడు, దాతలు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి తమ వంతు సాయం అందించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు మల్లిపెద్ది సుబ్రహ్మణ్యం, కొడాలి రామరాజు, వాసే మురళి, సర్పంచ్ కటికల జ్యోతిలత, ఉప సర్పంచ్ గరికపాటి రాంబాబు, కూటమి నేతలు గరికపాటి వెంకటేశ్వరరావు, పెన్నేరు రమేష్ బాబు, మాదా శ్రీనివాసరావు, తోట చిన్నారి, పామర్తి సూరిబాబు, గుడిసెల రమేష్, కడప బాబి, కటకం కొండ, తోము వెంకటరత్నం, మళ్లీ, కనకం పెద్దిరాజులు, గడ్డం నిరంజన్ రావు, మండ మురళి నాంచారయ్య, తాసిల్దార్ లోకరాజు, ఎంపిడిఓ సారధి,రెవెన్యూ, విద్యుత్ శాఖ ఉద్యోగులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# దైవ సంకల్పం తోడై ప్రపంచ దేశాల నుండి అన్నదానం దాతలు



## నేడు గురజాలలో విద్యుత్ సరఫరానిలిపివేత

జనసముద్రంన్యూస్, జనవరి20, గురజాల.

సబ్‌స్టేషన్‌లో అత్యవసర మరమ్మత్తుల కారణంగా మంగళవారం పల్నాడు జిల్లా గురజాల,గంగవరం,పల్లెగుంత,అంబాపురం గ్రామాలలో నేడు అనగా మంగళవారం ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు గురజాల ఏడిఈ ఎం. శ్రీనివాసరావు తెలిపారు. కావున ఆయా గ్రామాల్లోని విద్యుత్ వినియోగదారులు తమ సిబ్బందికి సహకరించవలసిందిగా ఆయన కోరారు.



## చిలకలూరిపేట లోజరిగిన జాతీయ రహదారి భద్రతా మహోత్సవాలు -2025

జనసముద్రంన్యూస్, జనవరి 20, చిలచిలకలూరిపేట.జాతీయ రహదారి భద్రతా మహోత్సవాలు -2025 కార్యక్రమంలో భాగంగా చిలకలూరిపేట, కళామందిర్ సెంటర్లో ఇంచార్జ్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ( ఎం.వి.ఐ) కె ల్. రావు సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వాహనదారులు పాటించాల్సిన భద్రతా నియమాలను ప్రజలకు చెప్పారు. ప్రమాదాలు జరగకుండా ప్రజలలో అవగాహన కలిగించటమే.. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని అన్నారు.



## జనసేన నాయకుడు గోపి మిరప పంటను ధ్వంసం చేసిన దుండగులు

జనసముద్రంన్యూస్, జనవరి 20, మాచర్ల.

పల్నాడు జిల్లా మాచర్ల మండలం జమ్మలమడక గ్రామానికి చెందిన జనసేన పార్టీ నాయకుడు గొబ్బూరి గోపి తన వ్యవసాయ భూమిలో పండించిన మిరప పంటను కొంతమంది దుండగులు ధ్వంసం చేశారు. రైతు గోపి పొలానికి వెళ్లి చూసేసరికి మిరప పంట పొలం అంతా తొక్కి ధ్వంసం చేయబడి ఉంది. ఈ మేరకు రైతు పోలీసులకు ఫిర్యాదు చేశారు. జనసేన పార్టీ మాచర్ల నియోజకవర్గ సమన్వయకర్త బూసా రామాంజనేయులు పొలంలోని పంటను పరిశీలించటం జరిగింది.

## గుడివాడ డిఎస్పీగా బాధ్యతలు చేపట్టిన వి. ధీరజ్ వినీల్



జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. జనవరి.20.

గుడివాడ సబ్ డివిజన్ నూతన డిఎస్పీగా వి. ధీరజ్ వినీల్ సోమవారం మధ్యాహ్నం బాధ్యతలు చేపట్టారు. రాజేంద్రనగర్ లోని డీఎస్పీ కార్యాలయంలో అధికారికంగా బాధ్యతలు చేపట్టిన ధీరజ్ వినిల్ కు సబ్ డివిజన్ పరిధిలోని సిఐలు, ఎస్సైలు, మరియు పోలీస్ అధికారులు పుష్ప గుచ్చాలు అందిస్తూ స్వాగతం పలికారు.



## చింతలపూడి ప్రభుత్వ ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న డాక్టర్స్ పోస్టులను భర్తీ చేయాలి సిపిఐ నగర కమిటీ డిమాండ్

జన సముద్రం ఏలూరు జిల్లా చింతలపూడి

చింతలపూడి పట్టణంలో ఉన్నటువంటి ఏరియా ఆసుపత్రి స్థాయి 50 పడకల పెంచి 23 మంది డాక్టర్స్ పోస్టులను శాంక్షన్ చేయగా ఇక్కడ 12 మంది మాత్రమే పనిచేస్తున్నారని మిగతా 11 పోస్టులు ఖాళీగా ఉన్నాయని వాటిని భర్తీ చేయాలని కోరుతూ సిపిఐ నగర కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు సంతకాల కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కంచర్ల గురవయ్య సహాయ కార్యదర్శి తోర్లపాటి బాబు నగర కమిటీ సభ్యులు ఎస్.కె కాలేశా తాడిగడప మాణిక్యాలరావు మార్త అమ్ములు శ్రీరాముల రామకృష్ణ మానేపల్లి రామారావు తదితరులు పాల్గొన్నారు

### జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమం






ఉమ్మడి కడప జిల్లా జన సముద్రం న్యూస్ జనవరి 20

ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం జాతీయ ప్రధాన రహదారి ముక్కావారి పల్లె నుండి 2.5 కి.మీ.. అప్పారావు సర్కిల్ కాశి నగరం నందు జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమ%శీ% ప్రపంచ దేశాలలో ఉంటున్న ఎంతోమంది ప్రత్యేకంగా గుర్తిస్తూ వారి యొక్క పుట్టినరోజులు వారి పిల్లల పుట్టినరోజులు వారి యొక్క పెల్లిరోజు లు అలా ఎన్నో శుభకార్యాల రూపంలో పేదల ఆకలి తీర్చాలా దయ దాతృ హృదయం కలిగిన దాతలు దృఢ సంకల్పంతో నడుస్తున్న జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు ప్రపంచంలో ఎన్నో దేశాల నుండి అమెరికా, కువైట్, (లండన్), ఇంగ్లాండ్, ఐర్లాండ్, బెహరు న్ , దుబాయ్ ,స్పెయిన్, ఇటలీ,మొదలగు ఇంకా ఎన్నో దేశాల నుండి దాతలుగా ముందుకు వస్తూ జీవనజ్యోతి ఆనంద నిలయం నకు అండగా నిలుస్తూ ముఖ్యమైన పండుగలకు ఎన్నో రకాలుగా అన్నదానం దాతలు గా వస్త్ర దాతలు గా మరియు నిత్యవసర సరుకులు దాతలుగా ముందుకు వస్తూ డబ్బులు అవసరం లేదు అని ప్రకటిస్తున్న జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం చైర్మన్ పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామిని ప్రత్యేక ఆదర్శంగా గుర్తిస్తూ వస్తు



రూపేనా నిత్యవసర సరుకులు రూపేనా ప్రధాన పట్టణాల ద్వారా ప్రధాన సూపర్ మార్కెట్ల ద్వారా జనరల్ స్టోర్ ల ద్వారా నిత్యవసర వస్తువుల, సరుకులు అందిస్తూ అండగా నిలుస్తున్న ప్రపంచ దేశాలలోని ఎంతోమంది ఇప్పటివరకు అన్నదానం దాతలుగా నిత్యవసర సరుకులు దాతలుగా, వైద్య క్యాంపులు ఏర్పాటు చేసి వైద్య సౌకర్యాలు కల్పించిన దాతలుగా, మరియు ఇప్పటివరకు దాతలుగా నిలిచిన వారందరికీ ప్రత్యేకమైన కృతజ్ఞతలు జీవనజ్యోతి ఆనంద నిలయం చైర్మన్ పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామి ప్రత్యేకంగా తెలిపారు అలాగే జీవనజ్యోతి ఆనంద నిలయం సేవలను గుర్తించేటట్లు అందరికీ చేరవేసిన చరవాణి మాధ్యమాల, వినియోగదారులకు అలాగే కొందరు కన్న తల్లిదండ్రులకు మూడు పూటలా భోజనం పెట్టనివారు శాశ్వత నిత్య అన్నదానం పైన దుష్ప్రచారం విధంగా మాటలు చెబుతున్న వారికి జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం ను అపార్థం చేసుకునే విధంగా ప్రచారం చేస్తున్న వారికి ప్రత్యేకమైన అభినందనలతో కృతజ్ఞతలు తెలిపిన చైర్మన్ పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామి కొందరు వ్యతిరేకంగా ప్రచారం చేయడం వల్ల ప్రత్యేకంగా సందర్శిస్తూ జరుగుతున్న కార్యక్రమాలను అభినందిస్తూ ఎన్నో మార్లు ప్రశంసలు రాష్ట్రస్థాయి ఉన్నత ప్రభుత్వ అధికారులు ప్రభుత్వ యేతర అధికారులు వ్యాపారవేత్తలు ప్రముఖ రాజకీయ పార్టీల అధినేతలు అందరూ గుర్తించుటకు సహకరించిన మండల స్థాయి ప్రభుత్వ అధికారులకు ప్రైవేటు అధికారులకు తాలూకాస్థాయి ప్రభుత్వ అధికారులకు ప్రవేటు అధికారులకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపిన జీవనజ్యోతి ఆనందం చైర్మన్ పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామి అన్ని ప్రాంతాల ప్రజలకు అన్ని రాష్ట్రాల ప్రజలకు అన్ని దేశాల ప్రజలకు ప్రత్యేకమైన హృదయపూర్వక నమస్కారాలు తెలియజేసిన అన్ని రకాల దివ్యాంగులకు, వృద్ధులకు, చిన్నారులకు భాట చారులకు నిత్య ఉచిత సేవకులు గొప్ప దృఢ సంకల్ప బలం ఉన్న జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం చైర్మన్ పాణ్యం సుబ్రమణ్యం స్వామి.

## పామిడి పట్టణానికి "క్రీడా వికాస కేంద్రం,మినీ స్టేడియం" ఏర్పాటు చేయాలని కోరిన సీనియర్ క్రీడాకారులు


### -సీనియర్ క్రీడాకారులు ఎన్.రాఘవేంద్ర, నక్కల రామాంజినేయులు






జనసముద్రం న్యూస్ జనవరి 20 ( పామిడి )

గుంతకల్లు శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం కి ముఖ్య విషయం ఏమనగా నా పేరు ఎన్ రాఘవేంద్ర మరియు యన్.రామాంజినేయులు పామిడి మండలం ముఖ్య విషయం ఏమనగా మన పామిడి మండలానికి ఒక క్రీడా వికాస కేంద్రం (ఇండోర్ స్టేడియం) ఏర్పాటు చేయాలని కోరుతున్నాము. పామిడి మండలానికి ఒక ఇండోర్ స్టేడియం స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ నుంచి తీసుకురావాల్సిందిగా కోరుచున్నాము. పామిడి మండలంలో స్పోర్ట్స్ పరంగా క్రీడాకారులు చాలామంది ఉన్నారు. ప్రతి సంవత్సరము ప్రతి నోటిఫికేషన్ లోనూ స్పోర్ట్స్ కోటాలో ఎన్నో జాబులు ఏపీ గవర్నమెంట్ నుంచే కాకుండా సెంట్రల్ గవర్నమెంట్ నుంచి ఎన్నో స్పోర్ట్స్ కోట జాబ్స్ నోటిఫికేషన్లు వస్తున్నాయి.కావున క్రీడాకారులు పామిడి పట్టణ కేంద్రంలో చాలా పెద్ద సంఖ్యలో క్రీడాకారులను తయారు చేయాల్సింది ఉంది కాబట్టి మన పామిడి పట్టణానికి ఎలాగైనా క్రీడా వికాస కేంద్రం( మిని ఇండోర్ స్టేడియం) ఏర్పాటు చేయాలని కోరుతున్నాము.కానీ స్పోర్ట్స్ స్టేడియం ఉంటే ఇంకా మరెన్నో అవకాశాలు యువతకు ఎన్నో విధాలుగా ఉపయోగపడతాయని క్రీడా కారులు కోరారు.



## 20 ఏళ్ల వెట్టిచాకిరికి నాంది!

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ప్రతినిధి జనవరి 20 ద్వారకాతిరుమలజి ఆంధ్రప్రదేశ్ దేవా దాయ ధర్మాదాయ శాఖ ప్రముఖ దేవాలయాల్లో ఒకటైన ద్వారకాతిరుమల దేవస్థానం ఎన్.ఎం.ఆర్ ఉద్యోగులు చిన్న వెంకన్న ఆలయంలో సుమారు 50 మంది కాంట్రాక్టు ఉద్యోగులు 20 సంవత్సరాల నుండి పనిచేస్తున్నారు, వీరందరూ దాదాపు 50 సంవత్సరాల వయసుకు చేరారు, ఎన్ని ప్రభుత్వాలు మారినా వీరి తలరాతలు మాత్రం మారకుండా పోయాయి, చాలీచాలని జీతాలతో కుటుంబ పోషణ సాగక ఆర్థిక ఇబ్బందులతో తీవ్ర అవస్థలు పడుతూ ఉండేవారు, అన్ని దేవాలయాల్లో వర్తించిన జీవోలు తమకు ఎందుకు వర్తించమని ఆవేదన చెందుతూ ఉండేవారు,


THE HON'BLE Dr.JUSTICE K. MANMADHA RAO

WRIT PETITION Nos.30186 of 2014 + 11467 of 2013 and C.C.No. 84 of 2015

COMMON ORDER:

Writ Petition No.30186 of 2014 is filed under Article 226 of the Constitution of India, claiming the following relief:


"....Issue an order or direction more particularly one in the nature of Writ of Mandamus, declaring the action of the respondents in not extending the time scale as Conductor in the cadre of Record Assistant to the petitioner as done in the case of other employees of Respondent No.3 Devasthanam and other employees of other Devasthanams, as illegal, arbitrary, improper, unjust, discriminator and violative of Article 14 and 16 of Constitution of India and consequently direct the respondents to extend the time scale to the petitioner as Conductor in the cadre of Record Assistant and also grant consequential benefits, including monitory benefits and pass such other orders."

Writ Petition No.11467 of 2013 is filed under Article 226 of the Constitution of India, claiming the following relief:

"....Issue an order or direction more particularly one in the nature of Writ of Mandamus declaring the action of the 3rd respondent in rejecting the petitioner's representation for regularization of his services as a NMR in his proceedings Rc.No. A1/1763/2012, dated 07.08.2012 as illegal, arbitrary and violative of principles of natural justice and consequently set aside the proceeding Rc.No.A1/1763/2012, dated 07.08.2012 of the 3rd respondent by directing the respondents to consider the case of the petitioner for regularization to the post of Conductor in the vacant post or any other post in the 3rd respondent organization in his representation dated 05.09.2012 and pass such other orders."

Contempt Case No.84 of 2015 is filed under Section 10 to 12 of the Contempt of Courts Act for willful and intentional disobeying the orders of this Court in W.P.No.30186 of 2014, dated 10.10.2014.

రిటైర్మెంట్ వయసు దగ్గర పడుతున్న కాంట్రాక్టు ఉద్యోగులుగానే మిగిలిపోతామని విచారణ వ్యక్తం చేస్తూ ఉండేవారు, కాంట్రాక్ట్ ఉద్యోగుల్లో కొందరు అనారోగ్యం కారణాలతో మరణించిన వారి కుటుంబాలకు ఎటువంటి న్యాయం జరగలేదని ఆందోళన వ్యక్తం చేసేవారు, కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణకు అప్పటి ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చిన వాటిని దేవస్థానం అధికారులు అమలు చేయలేదని కొంతమంది కాంట్రాక్టు ఉద్యోగులు మండిపడ్డారు, అధికారుల అండదండలు ఉన్న కొంతమంది కాంట్రాక్టు ఉద్యోగులను గుట్టుచప్పుడు కాకుండా రెగ్యులరైజ్ చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని కొంతమంది ఆరోపించారు, కానీ చిన్న వెంకన్న ఆలయంలో మాత్రం ఓ అధికారికి నచ్చిన వారికి మాత్రమే అందనం ఎక్కించే ప్రయత్నం చేసేవాడు చేశారు కూడా ఏది ఏమైనా కాంట్రాక్టు ఉద్యోగులందరికీ మోక్షం కలిగేలా ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రముఖ దేవాలయాల్లో పనిచేసే ఎన్ ఎం ఆర్ కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేయమని దేవాదాయ ధర్మాదాయ కమిషనర్ కు ఆర్డర్ ఇవ్వడం జరిగింది,



## మాజీ సర్పంచ్ బత్తుల నరసింహారావు కి ఘన నివాళు లర్పించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్ కుమార్

గోకవరం. జనసముద్రం న్యూస్ జనవరి 20.

గోకవరం మండలం వెదురుపాక టిడిపి నాయకులు, గ్రామ మాజీ సర్పంచ్, నీటి సంఘం అధ్యక్షులు బత్తుల నరసింహారావు ఇటీవల స్వర్గస్తులైనారు. నరసింహారావు పెద్ద రోజు కార్యమునకు స్థానిక ఎమ్మెల్యే, దేవస్థానం బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ హాజరై నరసింహారావు చిత్రపటానికి ఘనంగా నివాళు లర్పించారు . నరసింహారావు కుమారుడు మండల ఐటీడీపీ ఛాంపియన్ బత్తుల శ్రీనివాస సారంగదరుడు (యస్ బాబు)ను, వారి కుటుంబ సభ్యులను నెహ్రూ, నవీన్ పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ మాజీ సర్పంచ్ నరసింహారావు సేవలు పార్టీకి మరువలేనివని అటువంటి నాయకుడిని కోల్పోవడం చాలా దురదృష్టకరమన్నారు. నవీన్ కుమార్ మాట్లాడుతూ బత్తుల కుటుంబం మాకు ఎప్పుడు అండగా ఉందని భవిష్యత్తు కాలంలో వారి కుటుంబానికి మేము ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఆయన భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయి, నియోజకవర్గ, మండల,గ్రామ స్థాయి నాయకులు, అధికారులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.






## ఉచిత పశువైద్య శిబిరాలను రైతులు వినియోగించుకోవాలి : డాక్టర్ దిలీప్

జన సముద్రం న్యూస్, జనవరి 20, కారంపూడి.పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి మండలంలోని స్థానిక పట్టణ పశువైద్య శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ దిలీప్ సోమవారం ఉచిత పశువైద్య శిబిరాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కారంపూడి సర్పంచ్ సరస్వతి- బాలు నాయక్, కటికల బాలకృష్ణ, తండా మస్తాన్ జానీ హాజరయ్యారు. అనంతరం డాక్టర్ దిలీప్ పశువులను పరీక్షించి, ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి నుంచి వచ్చే ఈనెల 31వ తేదీ వరకు ఈ శిబిరాలు జరుగుతాయన్నారు. మండలంలో రోజుకు ఒక గ్రామంలో పశు ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. కాబట్టి పశువులు పెంచుకునే రైతులు అందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పశు వైద్య సిబ్బంది,బొగ్గరపు బ్రహ్మం పాల్గొన్నారు.



## తిరుమలాయపాలెంలో కబాడీ పోటీల విజేతలకు బహుమతి ప్రధానం చేసిన జ్యోతుల అనీష్ నెహ్రూ

గోకవరం జనసముద్రం న్యూస్ జనవరి 20

జగ్గంపేట నియోజకవర్గం గోకవరం మండలం తిరుమలాయ పాలెం గ్రామంలో సర్పంచ్ పురం శెట్టి శివాజీ , ఎంపీటీసీ చేన్నంశెట్టి చక్ర రావు ఆధ్వర్యంలో జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ఏర్పాటు చేసిన కబాడీ పోటీలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ తనయుడు జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ మనవడు నవ యువ నేత జ్యోతుల అనీష్ నెహ్రూ అనంతరం విజేతలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ శివాజీ మాట్లాడుతూ సంక్రాంతి సంబరాల్లో భాగంగా తిరుమలాయపాలెం గ్రామ దేవత కడేలమ్మ జాతర మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించి జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలు ఏర్పాటు చేశామని ఈ కబడి పోటీలను చిరంజీవి జ్యోతుల అనీష్ నెహ్రూ ప్రారంభించి విజేతలకు బహుమతి ప్రధానం చేశారని తెలియజేశారు.

## పెద్దపల్లి జిల్లా బస్సు డిపోకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బస్ స్టేషన్ గా నామకరణం చేయాలి

### కనుకుంట్ల సదానందం



జనసముద్రం న్యూస్ : జనవరి 20 (పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్)

పెద్దపల్లి జిల్లాకు బస్సు డిపో రావడానికి సహకరించిన ప్రతి ఒక్క నాయకులకు అధికారులకు పేరుపేరునా నాతరఫున కృతజ్ఞతలు తెలియజేస్తు బస్సు డిపో ఏర్పడడం వలన మారుమూల గ్రామాలకు కూడా బస్సులు నడిపించే అవకాశం ఉంటుంది బస్సులు ఊరూరా నడవడం వల్ల ఆ గ్రామాలు అభివృద్ధి దిశగా ప్రయాణిస్తాయని బస్సు డిపో పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా ఏ మండలాలలో ఏ గ్రామాలలో అయితే బస్సుల సౌకర్యం లేవో అటువంటి గ్రామాలకు మండలాలకు బస్సుల రాకపోకల సౌకర్యాలు కల్పించాలని అంతేకాకుండా పెద్దపల్లి జిల్లా బస్సు డిపోకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బస్ స్టేషన్ గా నామకరణం చేయాలని పెద్దపల్లి మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన కనుకుంట్ల సదానందం తేదీ :20 జనవరి 2025 రోజున పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం దరఖాస్తును ఇచ్చారని ఒక ప్రకటనలో తెలిపారు.



## ఘనంగా అంకాళమ్మ, కుంటేమ్మ అమ్మవారి ఊరేగింపు కార్యక్రమం

జనసముద్రం న్యూస్ జనవరి 20 ( పామిడి )పామిడి పట్టణంలోని కొండూరు రోడ్డులో వెలిసిన అంకాళమ్మ కుంటేమ్మ అమ్మవార్ల జాతర సందర్భంగా సాయంత్రం 5.30గంటలకు అమ్మవార్ల గ్రామోత్సవం ప్రారంభమైండి. ఆత్మకూరు మండలం నుండీ విచ్చేసిన సోమశేఖర్ బృందం ఉరుములు వాయుద్యాలు, డి జె సౌండ్ సిస్టం మధ్య ఊరేగింపు ప్రారంభమైంది పూజారి నాగన్న, రాణి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఊరేగింపు జరిగింది. ప్రతి ఆలయంలో ని దేవుళ్ళకు కొబ్బరికాయ లు సమర్పిస్తూ సాగింది. భక్తులు అడుగడుగునా ఫల పుష్పలు సమర్పించారు.భక్తులకు లడ్డు ప్రసాదం అందించారు.



## అనుమతులు ఇచ్చిన ఇవ్వకున్న నల్లగొండలో రైతు దీక్ష చేసి తీరుతాం

### -ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్

యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి.20,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ ఆలేరు:-రైతు దీక్షకు అనుమతి ఇవ్వలేదంటేనే ప్రభుత్వం యొక్క డొల్లతనం బయటపడుతుంది.రుణమాఫీ చేయకుండా,రైతు భరోసా 15 వేలు ఇవ్వకుండా ప్రభుత్వం మోసం చేసింది.నల్లగొండలో రైతుదీక్ష చేసి తీరుతాం,అనుమతులు ఇచ్చిన ఇవ్వకున్న దీక్ష జరుగుతుంది.రైతులు అధిక సంఖ్యలో తరలిరావాలి.ఎన్ని కేసులు పెట్టిన కాంగ్రెసు ను నిలదిస్తూనే ఉంటాం.కాంగ్రెస్ ను వెంటాడుతాం,వేటాడుతాం.అన్నదాతలకు భరోసాగా పోరాటం చేస్తామని ఆలేరు మాజీ ఎమ్మెల్యే బుడిద బిక్షమయ్య గౌడ్ అన్నారు.

# సంగారెడ్డి లో జరుగు సిపిఎం రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయండి

### -సిపిఎం జిల్లా కమిటి సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి పిలుపు




యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి.20,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ బీబీనగర్ సిపిఎం పార్టీ ఆఫీసులో మహాసభకు సంబంధించిన వాల్ పోస్టర్స్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి మాట్లాడుతూ ఈనెల 25 నుండి 28 వరకు పారిశ్రామిక కేంద్రమైన సంగారెడ్డిలో జరుగు సిపిఎం రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఆరు గ్యారంటీల హామీతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరం పూర్తయినా ఒకటి,రెండు గ్యారెంటీలను మాత్రమే ఇప్పటివరకు అమలు చేసిందన్నారు.నేటికీ రెండు లక్షల రైతు రుణమాఫీ చేయలేదన్నారు.ఇటీవలనే ఒక రైతు బ్యాంకులోనే బలవన్మరణానికి పాల్పడ్డాడని గుర్తుచేస్తూ,రైతులు ఎంత మదన పడుతున్నారో ప్రభుత్వం గ్రహించాలన్నారు.ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు,రైతు భరోసా లబ్ధిదారులకు సంబంధించి గ్రామ సభల్లో నిర్ధారించి అమలు చేయడానికి ప్రభుత్వం పూనుకున్నదని తెలిపారు.కానీ ఎన్నికల ముందు చెప్పినట్టుగా రైతు భరోసా సంవత్సరానికి 15,000 కాకుండా 12,000 రూపాయలు మాత్రమే ఇస్తామని చెప్పడం రైతులను మోసం చేయడమేనన్నారు.రాష్ట్రంలో ప్రతి మహిళకు ప్రతినెల 2,500 రూపాయలు నేటికీ అమలుకు నోచుకోలేదని విమర్శించారు. వృద్ధాప్య, వితంతు,ఒంటరి మహిళలకు పెన్షన్లు నాలుగువేలు అమలు చేయలేదన్నారు.మూసి ప్రక్షాళన విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చెప్పినట్టుగా మూసీ నదిలో స్వచ్ఛమైన నీరు ప్రవహించేలా చర్యలు చేపట్టాలన్నారు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వ్యవసాయ పంటలకు స్వామినాథన్ కమిషన్ సిఫారసుల మేరకు ప్రస్తుతం ఉన్న మద్దతు ధరను పెంచుతూ పార్లమెంటులో కనీస మద్దతు ధరకు చట్టం చేయాలని,కార్మికులకు నష్టదాయకమైన నాలుగు లేబర్ కోర్డ్స్ ను రద్దు చేయాలని,ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటుపరం చేయొద్దని,ఉపాధిని పెంచే అభివృద్ధి చేయకుండా ప్రజలపై భారాలువేసే పనులు చేస్తుందన్నారు.జరగనున్న సిపిఎం రాష్ట్ర 4వ మహాసభల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా భవిష్యత్తు పోరాట కార్యాచరణ రూపొందించుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్,నాయకులు ఒవల్దాస్ సతీష్,కందాడి దేవేందర్ రెడ్డి,ఒవల్దాస్ శ్రవణ్,ఆకుల రమేష్,చవగోని రాజు,పొన్నాల నవీన్,కూకుట్ల బాలరాజు,పొన్నాల మల్లేష్,అందె శ్రీను,బింగి ఐలయ్య,నోముల ఎల్లారెడ్డి,గండు బసవయ్య,మానుబాటి బాలకృష్ణ,మేడబోయిన మల్లేశం,బాత్క అంజనేయులు పాల్గొన్నారు.

# ప్రధానోపాధ్యాయునిపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

### ఉపాధ్యాయులపై దాడి సమాజంలో విలువల పతనానికి నిదర్శనం

### రాచకొండ ఉపేందర్, టిపిటిఎఫ్ జిల్లా కార్యదర్శి



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జనవరి 20

మహబూబాబాద్ జిల్లాలోఉపాధ్యాయులపై అకారణంగా జరుగుతున్న దాడులు సమాజంలో విలువల పతనానికి నిదర్శనమని టి పి టి ఎఫ్ జిల్లా కార్యదర్శి రాచకొండ ఉపేందర్ అన్నారు. రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రాములు పై జరిగిన దాడికి మధ్యాహ్న భోజన సమయంలో బ్రాహ్మణపల్లి పాఠశాలలో ఉపాధ్యాయులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర క్రియాశీలకమైనదని అన్నారు. నేటి సమాజంలో విలువలు నానాటికి దిగజారిపోతున్న ప్రస్తుత పరిస్థితులలో ఉపాధ్యాయులపై దాడి చేయడం వల్ల విద్యార్థుల ముందు ఉపాధ్యాయులకు విలువ లేకుండా పోతుందని వారు చెప్పే మాటలు విద్యార్థులు పట్టించుకోరని అన్నారు. దీనివల్ల అంతిమంగా విద్యార్థులు నష్టపోతారని సమాజంలో నైతిక విలువలు ఇంకా దిగజారిపోతాయని అన్నారు. ఏ ఉపాధ్యాయుడు విద్యార్థులను కావాలని దండించడం గాని, దూషించడం కానీ చేరని వారి ప్రవర్తనలో మార్పు తీసుకురావడానికి కొన్నిసార్లు మందలిస్తారని తప్పు చేసినప్పుడు కూడా ఏమి పట్టించుకోక పోతే విద్యార్థుల్లో క్రమశిక్షణ ఎలా పెరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలా దాడులు చేయడం వల్ల ఉపాధ్యాయులు ఏ విధంగా విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించడానికి కృషి చేస్తారని ప్రశ్నించారు.గత నెలలో రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలంలోని తుక్కుగూడ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు కంబలి రాములు పై మతోన్మాద వ్యక్తులు కావాలని చేసిన దాడిని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ తీవ్రంగా ఖండిస్తుందని, దాడికి పాల్పడిన దుండగులపై చట్టపరంగా కేసులు పెట్టి వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుగులోత్ బద్రు, పి మౌనిక, మాడిశెట్టి సూర్యప్రకాష్, జి పవన్ రాజ్, బి శ్రీదేవి, కుప్పం సూర్య తేజ, బానోత్ శంకర్, గిద్దె శృతి పాల్గొన్నారు.

# ఈ నెల 21 నుండి 24 వరకు గ్రామ సభలను ఖచ్చితంగా షెడ్యుల్ ప్రకారం నిర్వహించాలి

**గ్రామ సభలకు విస్తృత ఏర్పాట్లు చేయాలి**

**లబ్ధిదారుల ఎంపిక అనేది నిరంతర ప్రక్రియ**

**అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయడమే ప్రభుత్వ లక్ష్యం**

**ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు అధికారులందరూ అంకితభావంతో పనిచేయాలి**


**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**






మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జనవరి 20


మహబూబాబాద్ జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మచారి తో కలిసి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ జిల్లాలోని ప్రత్యేక అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, ఇతర సంబంధిత అధికారులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జనవరి 26న అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాల (రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు) పై ఈ నెల 21 నుండి 24 వరకు గ్రామ సభల నిర్వహణపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల వంటి కీలకమైన నాలుగు సంక్షేమ పథకాల అమలును జనవరి 26న ప్రారంభించనున్న నేపథ్యంలో ఈ నెల 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామ సభలను షెడ్యుల్ వారీగా ఖచ్చితంగా సమయపాలన పాటిస్తూ నిర్వహించాలని, ఎక్కడ కూడా నిర్లక్ష్యాని తావు లేకుండా అధికారులందరూ అత్యంత జాగ్రత్తగా ఈ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని పేర్కొన్నారు. అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు. గ్రామ సభలలో ఫ్లెక్సీ లు, మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసుకోవాలని, అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల నోటీసు బోర్డులో అర్హుల జాబితాను ప్రచురించాలని, గ్రామ సభల్లో వచ్చే ఫిర్యాదులపై రిజిస్టర్ లను ఏర్పాటు చేసి, అర్జీలను స్వీకరించాలని, గ్రామ సభలలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్వహించాలని, గ్రామ సభలను ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణంలో నిర్వహించాలని, గ్రామ సభలకు విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని, ప్రభుత్వ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాలలో లబ్దిదారుల జాబితాను గ్రామ సభల్లో చదివి వినిపించాలని, అభ్యంతరాలుంటే దరఖాస్తులు స్వీకరించాలన్నారు. ఎలాంటి అపోహలు తలెత్తకుండా ప్రజలకు స్పష్టంగా వివరించాలని, ఈ మొత్తం సంక్షేమ పథకాల రోజు వారీ ప్రక్రియను మండల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. గ్రామ సభల తీర్మాన ప్రతులను సురక్షితంగా, ఎంతో జాగ్రత్తగా భద్రపరచాలని సూచించారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈఓ పురుషోత్తం, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డిపిఓ హరిప్రసాద్, డిఎస్ఓ ప్రేమ్ కుమార్, ఇతర జిల్లా ప్రత్యేక అధికారులు, మండలాల ప్రత్యేక అధికారులు, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పసుల రామ్మూర్తి పై కేసు నమోదు చేయండి

జనసముద్రం న్యూస్ జనవరి 21 హుజూర్నగర్ నియోజకవర్గంమేము హుజూర్నగర్ ఎమ్మార్పీఎస్ పట్టణ కమిటీ అధ్యక్ష మరియు కార్యదర్శి చింతిరాల నాగయ్యమరియు మంద నాగరాజు హుజూర్నగర్ కుల ఎస్సీ మాదిగ 16వ తారీఖున ప్రెస్ మీట్ లో పైన పేర్కొన్న వ్యక్తి పశువుల రామ్మూర్తి ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు శ్రీ మందకృష్ణ మాదిగను అసభ్య పదజాలంతో అనగా మందకృష్ణను కొట్టి చంపే రోజు వస్తుందని అలాగే ఎమ్మార్పీఎస్ వర్గీకరణకు మద్దతు తెలిపే వారిని దేశ దేశం నుండి వెలివేయాలని పెద్దపల్లి జిల్లా గోదావరిఖని ప్రెస్ క్లబ్లో శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడటం జరిగింది కావున గౌరవ శ్రీ మందకృష్ణ మాదిగను అఘోర పరిచే విధంగా మాట్లాడిన వ్యక్తి పైన తగు చట్టపైన చర్యలు తీసుకోవాలని హుజూర్నగర్ ఎమ్మార్పీఎస్ పట్టణ కమిటీ ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చించిర్యాల నాగయ్య పట్టణ ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి మందా నాగరాజు మాదిగ కోశాధికారి రవీంద్ర మాదిగ నియోజకవర్గం అధ్యక్షులు మచ్చలుకూరి ప్రసాద్ జడ్పిటిసి గల్లా వెంకటేశ్వర్లు అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు మీసాల శరత్ బాబు ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మంద వెంకటేశ్వర్లు నాగేశ్వరరావు మాదాస్



## శారీరక శ్రమ చేయడం వల్ల శరీరం ఆరోగ్యంగా ఉంటుంది

### ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళినాయక్

మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ జనవరి.20

మహబూబాబాద్ జిల్లా పరిధిలో శారీరక శ్రమ చేయడం వల్ల శరీరం ఆరోగ్యంగా ఉంటుందని ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళినాయక్ అన్నారు. సోమవారం నెహ్రు యువ కేంద్రం వారి ఆధ్వర్యంలో 18 మరియు 20వ తేదీలలో మహబూబాబాద్ పట్టణంలోని నూకల రామచంద్రారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహబూబాద్ క్రీడ ప్రాంగణంలో నిర్వహించిన బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళినాయక్ గెలుపొందిన యువతకు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బి మురళి నాయక్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తి తన దైనందిక జీవితంలో ఆటలాడడం అలవర్చుకోవాలని అప్పుడు మాత్రమే శారీరకంగా దృఢంగా వ్యక్తులు తయారవుతారని శారీరక శ్రమ చేయకుంటే ఆరోగ్యం అనేక అనారోగ్యాలకు దారి తీయడానికి అవకాశం ఉంటుందని కావున ప్రతి దైనందిన జీవితంలో కొన్ని గంటలు ఆటలకు కేటాయించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర మరియు చత్రపతి శివాజీ యూత్ అధ్యక్షులు అచ్చ సుజిత్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ శ్రీనివాస్ కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.








### జనసముద్రం న్యూస్ జనవరి 21 హుజూర్నగర్ నియోజకవర్గం

అభివృద్ధి ప్రధాత తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్యులు గౌరవనీయులు కెప్టెన్ శ్రీ నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డ ఏడాది కాలంలోనే హుజూర్ నగర్ నియోజకవర్గాన్ని వెయ్యి కోట్ల పైచిలుకు నిధుల అభివృద్ధి పనులతో ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు, పద్మావతి గార్లకి సంబంధించిన అభివృద్ధి పనుల ఛాయా చిత్రములతో మరియు స్థానిక కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల చిత్రములతో కాలమాన పట్టినకను ఉస్మానియా జే ఏ సి నాయకులు జాయింట్ సెక్రెటరీ చామకూరి శ్రీధర్ గారు ఏర్పాటు చేయగా కాలమాన పట్టికను గౌరవ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు ప్రారంభించిన అనంతరం స్థానిక నాయకులు హుజూర్ నగర్ పట్టణములో ఆవిష్కరించడం జరిగినది కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యారగని నాగన్న గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్ రావు, మంజు నాయక్, దొంగరి వెంకటేశ్వర్లు, గల్లా వెంకటేశ్వర్లు, కారంగుల వెంకటేశ్వర్లు, ఆదేర్ల శ్రీనివాస్ రెడ్డి, కుక్కడపు మహేష్, కొల్లపూడి యోహాన్, కోడి ఉపేందర్, సుదర్శన్, బెల్లంకొండ గురవయ్య, భాస్కర్ నాయక్, చిరంజ



### గట్టు మైసమ్మ అమ్మవారిని దర్శించుకున్న బిఆర్ఎస్ ప్రముఖులు

యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి.19,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ బొమ్మలరామారం గ్రామంలో గట్టు మైసమ్మ అమ్మవారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యేలు బూడిద బిక్షమయ్య గౌడ్,గొంగిడి సునీత,మాజీ మంత్రి ఎలిమినేటి ఉమా మాధవ రెడ్డి,మాజీ జెడ్పి చైర్మన్ సందీప్ రెడ్డి,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి మరియు మండల నాయకులు పాల్గొన్నారు.

### వడ్ల బస్తాల దొంగలు అరెస్ట్....11 కేసులలో 359 వడ్ల బస్తాలు స్వాదినం, వాటి విలువ 4,00,000/-8 మంది పై కేసు నమోదు.



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ జనవరి 20మహబూబాబాద్ జిల్లా నెల్లికుదుర్ మండలం మెచిరాజూపల్లి వద్ద నెల్లికుదుర్ ఎస్.ఐ సిబ్బంది తో కలిసి పెట్రోలింగ్ చేస్తుండగా ఒక అశోక్ లేలాండ్ వెహికల్ వేగంగా అనుమాస్పద్ధంగా వెళ్తుంటే వాహనాన్ని ఆపి తనిఖీ చేసి విచారించగా 50 వడ్ల బస్తాలు ఉన్నాయి, ఇవి ఎక్కడివి అని అడగగా డ్రైవర్ పేరు హలవత్ సాగర్, కొత్తూరు జీపీ రాపర్తి మండలం అతను కేసముద్రం మార్కెట్ లో రాము మరియు నెహ్రూ అనే వ్యక్తులకు అమ్ముతున్నట్లు చెప్పారు. వారిని పూర్తిగా విచారించగా మహబూబాబాద్ జిల్లా లో మెచూరాజుపల్లి - 50,తొర్రుర్-30,పూసపల్లి - 30,ఇనుగుర్తి -20 బస్తాలు మొత్తం 4 దొంగతనాలు మరియు వరంగల్ లో రాపర్తిలో 104 బస్తాలు, నెక్కొండ లో 75,పర్వతగిరి లో 30 మొత్తంగా 359 బస్తాలు కేసముద్రం లో స్వాదినం చేసుకోవడం జరిగింది.8 మంది పైన కేసు నమోదు చేయడం జరిగింది.కొన్నవారి పేర్లు బానోత్ నెహ్రు,బానోత్ రాము కేసముద్రం దొంగతనం చేసిన వారు సాగర్ %ం/శీ% భాష కొత్తూరు జీపీ, రాపర్తి, మరియు 5 గురు మైనార్లు,




## డ్రైవింగ్ పట్ల నిర్లక్ష్యం వద్దు మహబూబాబాద్ .. డి.టి.ఓ జైపాల్ రెడ్డి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జనవరి 20

మానుకోట పట్టణంలోని ఏకశిలా ఏంజెల్ పాఠశాలలో రోడ్డు భద్రత మాస ఉత్సవంలో భాగంగా మానుకోట జిల్లా ట్రస్మ ఆధ్వర్యంలో డ్రైవర్లకు అవగాహన సదస్సును నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మానుకోట డిటిఓ జైపాల్ రెడ్డి గారు మరియు జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రవీందర్ రెడ్డి గారు పాల్గొని ప్రసంగించారు డ్రైవర్లు డ్రైవింగ్ విషయంలో నిర్లక్ష్యం వద్దని స్కూల్ పిల్లల బస్సు డ్రైవింగ్ చేసే క్రమంలో చాలా జాగ్రత్తలు పాటించాలని మత్తు పానీయాలు సేవించి డ్రైవింగ్ చేయరాదని నిర్లక్ష్యం విడాలని ఆరోగ్య సమస్యలు ఏమైనా ఉంటే ఎప్పటికప్పుడు పర్యవేక్షించుకోవాలని స్కూల్ పిల్లలను ఎక్కించేటప్పుడు మరియు దించేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని బస్సుల యొక్క కండిషన్స్ ను ఎప్పటికప్పుడు పర్యవేక్షించుకోవాలని సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని డ్రైవింగ్ చేస్తున్నప్పుడు సెల్ఫోన్ కు దూరంగా ఉండాలని తగు జాగ్రత్తలను సూచించారు ఈ కార్యక్రమంలో లక్ష్మణరావు గారు ట్రస్మా మానుకోట మండల అధ్యక్షులు బిల్ల మల్లారెడ్డి సార్ తస్మా జిల్లా ఉపాధ్యక్షులు సురేష్ సార్ తస్మా మండల సెక్రెటరీ కమ్మగాని కృష్ణమూర్తి హోలీ అంజల్ ప్రిన్సిపాల్ రమేష్ రెడ్డి సార్ మరియు మెడికల్ ఆఫీసర్ మరియు ఫైర్ సిబ్బంది పాఠశాల బస్ డ్రైవర్లు పాల్గొన్నారు

# సర్పంచ్ ఎన్నికపై గల్ఫ్ కమిటీల నిఘ రిజర్వేషన్ల ఆధారంగా కీలక నిర్ణయం

### ఖానాపూర్ నియోజకవర్గం

జనసముద్రం న్యూస్ జనవరి 20 ఖానాపూర్ నియోజకవర్గం లోని జన్నారం మండలంలోని తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి కమిటీలు 15 కు పైగా ఉండగా అందులో 10కి పైగా కమిటీలు చాలా వరకు గ్రామాలలో సామాజిక సేవ, గ్రామ అభివృద్ధిలో చురుకుగా పనిచేస్తున్నాయి. ఆపదలో ఉన్న కార్మికుల కుటుంబాలను ఆదుకుంటూ గ్రామ అభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషిస్తున్నాయిరాబోయే సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో, రిజర్వేషన్లు అనుకూలిస్తే గల్ఫ్ కార్మికుల సమితి తరఫున సభ్యుల సర్పంచ్గా పోటీ చేయడం గురించి ఆశావాహులు కమిటీల ముఖ్య నాయకులతో చర్చలు జరుపుతున్నారు. గల్ఫ్ కార్మికులు గ్రామాల్లో పెద్ద సామాజిక వర్గాన్ని కలిగి ఉండటంతో, వారికి సమర్థ నాయకత్వం ద్వారా మరింత మద్దతు లభించవచ్చుని తెలంగాణ హెల్ప్ కార్మికుల కమిటీ జన్నారం మండల అధ్యక్షులు పాలజీ శ్రీనివాస్, జనరల్ సెక్రెటరీ దుమ్మల ఎల్లయ్య అన్నారు.రిజర్వేషన్లు అనుకూలించితే సర్పంచ్ బరిలో ఉండాలని ఒకవేళ అనుకూలించకపోతే గల్ఫ్ కార్మికులకు న్యాయం, సామాజిక సేవ, గ్రామ అభివృద్ధి, అంశాలను దృష్టిలో ఉంచుకొని మంచి నాయకునికి మద్దతు పలికి గల్ఫ్ కార్మికుల కుటుంబీకుల ఓట్లతో గెలిపించుకొని గ్రామపంచాయతీ కార్యవర్గంలో కీలక పాత్ర గల్ఫ్ కార్మికులు పోషించాలని అన్నారు.ఇప్పటికే



కొన్ని గ్రామాలలో రాజకీయ నాయకులు గల్ఫ్ కమిటీలతో మద్దతు కొరకు చర్చలు జరుపుతున్నట్టు మా దృష్టికి వచ్చిందని అన్నారు. మద్దతు విషయంలో చాలా జాగ్రత్త వహించాలని ఎలాంటి ప్రలోభాలకు లొంగద్దని వారు కోరారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జనవరి 20.మహబూబాబాద్ జిల్లాగణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు పటిష్టమైన ఏర్పాట్లను చేపట్టాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు.సోమవారం ఐ డి ఓ సి లోని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలను పట్టణంలోని స్థానిక ఎన్.టి.ఆర్ స్టేడియంలో నిర్వహణపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టోప్పో, కె.వీరబ్రహ్మాచారి లతో కలిసి సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ వేడుకలు జాతీయ భావం ఉట్టిపడేలా ఘనంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు.జాతీయ పతాకావిష్కరణ పోలీసు గౌరవ వందనం పరేడ్ కార్యక్రమాలను పోలీస్ శాఖ చేపట్టాలన్నారు.పరిసరాల పరిశుభ్రత పారిశుధ్యం నిర్వహణ మున్సిపల్ కమిషనర్ కు సూచిస్తూ వేదికను పుష్పాలంకరణ చేపట్టాలని ఉద్యాన శాఖ అధికారిని ఆదేశించారు.ముఖ్య అతిథులకు ఆహ్వాన పత్రాలు అందించడం ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందించే కార్యక్రమాలను రెవెన్యూ శాఖ పర్యవేక్షించాలన్నారు.కార్యక్రమానికి విచ్చేసే ఆహ్వానితులకు స్వాగతం పలుకుతూ సభ నిర్వహణను చేపట్టాలని ఆర్డిఓ మహబూబాబాద్ కు తెలిపారు.జిల్లా ప్రగతి పై రూపొందించే కాపీ ఏర్పాట్లను సిపిఓ, డిపిఆర్ఓ చూడాలన్నారు.ప్రెస్ గ్యాలరీ ఏర్పాటు చేయాలని తాసిల్దార్ కు సూచించారు. జాతీయ భావం ఉట్టిపడేలా సాంస్కృతి కార్యక్రమాల నిర్వహణ బాధ్యతలను విద్యాశాఖ అధికారులు చేపట్టాలన్నారు.ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలపై స్టాల్స్ ఏర్పాటు చేయాలని పలు శాఖ అధికారులకు సూచించారు. అగ్నిమాపక యంత్రాన్ని సిద్ధంగా ఉంచుకోవాలని ఫైర్ శాఖ అధికారిని ఆదేశించారు.అదేవిధంగా 108 వాహనాన్ని సిద్ధంగా ఉంచుకోవాలని వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని వైద్యశాఖ అధికారికి తెలియజేశారు.



గణతంత్ర దినోత్సవ వేడుకలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారికి సూచించారు. ఈ సమావేశంలో జెడ్పీ సి.ఈ.ఓ పురుషోత్తం,మహబూబాబాద్ ఆర్.డి.ఓ కృష్ణ వేణి, డి.ఎస్పీ తిరుపతి రావు, సి.పి.ఓ సుబ్బారావు, డి.ఎం.అండ్ హెచ్.ఓ డాక్టర్ మురళీధర్, డి.హెచ్.ఎస్.ఓ మరియన్న, డి.ఎస్.ఓ ప్రేమ్ కుమార్, మైనింగ్ అధికారి వెంకటరమణ, ఆర్.అండ్.బి ఈ.ఈ భీమ్లు, సివిల్ సప్లై అధికారి కృష్ణ వేణి, డి.ఈ.ఓ డాక్టర్ రవీందర్ రెడ్డి,ఇంచార్జ్ డి.పి.ఆర్.ఓ. వల్లోజు శ్రీనివాస్, మునిసిపల్ కమిషనర్ రవీందర్ యాదవ్, ఫైర్ సేఫ్టీ అధికారి నాగేశ్వరరావు, డి.వై. ఎస్.ఓ జ్యోతి, జి.సి.జి.డి.ఓ విజయకుమారి, మహబూబాబాద్ తహశీల్దార్ భగవాన్ రెడ్డి, కలెక్టరేట్ ఏ.ఓ మదన్ గోపాల్, సి -సెక్షన్ సూపరింటెండెంట్ బాలకిషన్, సీనియర్ అసిస్టెంట్ భరత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం గీత కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

### -కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బోలగాని జయరాములు

యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి.20,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జిల్లాలో పెండింగ్లో ఉన్న ఎక్స్ గ్రేషియాలకు నిధులు కేటాయించి బాధితులకు అందించాలని,జిల్లాలో వృత్తి చేస్తున్న ప్రతిగీత కార్మికుడికి సేఫ్టీ మోకులను అందించాలని కోరుతూ జరిగిన మహా ధర్నా జిల్లా అధ్యక్షులు రాగీర్ కృష్ణయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బోలగాని జయరాములు ముఖ్యఅతిథులుగా పాల్గొని ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచిన రాష్ట్రంలో కల్లుగీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో వారికి సంక్షేమానికి నిధులు కేటాయించడంలో నిర్లక్ష్యం చేస్తున్నదని ఇప్పటికైనా ప్రభుత్వం కల్లుగీత కార్మికుల సంక్షేమానికి పెద్ద మొత్తంలో నిధులు కేటాయించాలని వారికి రావాల్సిన పెండింగ్ ఎక్స్ గ్రేషియాలను బాధిత కుటుంబాలకు తక్షణమే అందించాలని నందనంలో తాటి ఈత ఉత్పత్తుల శిక్షణ నీరా కేంద్రాన్ని వెంటనే ప్రారంభించాలని వృత్తి చేస్తున్న ప్రతి గీత కార్మికుడికి సేఫ్టీ మోకులను తక్షణమే అందించాలని జయరాములు ప్రభుత్వాన్ని కోరారు.చేతి చేతివృత్తులలో అతి ప్రమాదకరమైన వృత్తి కల్లుగీత వృత్తి అని అట్టివృత్తిని గీత కార్మికులు తమ జీవన ఉపాధి కోసం గత్యంతరం లేని పరిస్థితులలో మన జిల్లాలో 18 వేలకు పైగా గీత కార్మికులు వృత్తి చేస్తున్నారని ఈ వృత్తి చేస్తున్న క్రమంలో ఈ సంవత్సర కాలంలో జిల్లాలో రాష్ట్రంలోనే ఎక్కడ లేని విధంగా 80 మందికి పైగా వృత్తిలో ప్రమాదానికి గురయ్యారని వారందరికీ ఎక్స్ గ్రేషియాలు మంజూరు అయినవి కాని ప్రభుత్వము వాటికి నిధులు కేటాయించకపోవడంతో అట్టి కుటుంబాలు చాలా దీన అవస్థ పరిస్థితులలో ఉన్నారని తక్షణమే ప్రభుత్వం నిధులు కేటాయించి బాధిత కుటుంబాలకు అందించాలని,భువనగిరి మండలం నందనం గ్రామంలో గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హాయంలో శంకుస్థాపన చేసిన తాటి ఈత ఉత్పత్తుల శిక్షణ.నీరా కేంద్రం ఇప్పటివరకు ప్రారంభించకపోవడం చాలా బాధాకరం అని గత ప్రభుత్వం శిక్షణ కేంద్రానికి కావాల్సిన బిల్డింగు,యంత్రాల ఏర్పాటుకు నిధులు కేటాయించి పనులు పూర్తి చేసిందని ఇప్పుడైనా నీర కేంద్రాన్ని వెంటనే ఈ ప్రభుత్వం ప్రారంభించి గీత కార్మికులకు ఉపాధి అవకాశాలు పెంచాలని కోరుతున్నామని అదేవిధంగా జిల్లాలో వృత్తి చేస్తున్న 18 వేలకు పైగా గీత కార్మికులకు వృత్తిలో ప్రమాదాల నివారణ కోసం ఇస్తున్న సేఫ్టీ మోకులను అందించాలని,వృత్తి చేస్తున్న ప్రతి గీత కార్మికుడికి ఉచితంగా మోటార్ సైకిల్



ఇవ్వాలని,ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ ప్రకారం గీత కార్మికుల పెన్షన్ 4000 రూపాయలు గా ఇవ్వాలని,వృత్తి చేస్తున్న గీత కార్మికుడు సహజ మరణం పొందిన ఐదు లక్షల రూపాయలు వారి కుటుంబానికి వచ్చేలా గీతన్న బీమా పథకం వర్తింపజేయాలని,ప్రతి గీత కార్మికుడి కుటుంబానికి రెండు లక్షల రూపాయల సబ్సిడీ రుణం ప్రతి సొసైటికి ఐదు ఎకరాల భూమి కేటాయించి తాటి,ఈత చెట్ల పెంపకానికి కావలసిన నీటి సదుపాయం ప్రభుత్వమే కల్పించాలని,కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా గీత కార్మికులకు ఇచ్చిన హామీలను అన్నింటిని వెంటనే అమలు చేయాలని కోరుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు దూపటి వెంకటేష్,గాజుల ఆంజనేయులు,నమిలే మహేందర్,అంతటి అశోక్,జిల్లా నాయకులు మారగోని శ్రీరామ మూర్తి,కొక్కొండ లింగయ్య,పండాల మైసయ్య,రంగ కొండల్,కొండ అశోక్,బావండ్ల పల్లి బాలరాజు,పులి భిక్షం,ఎర్ర రవీందర్,సీసా కృష్ణ,ఎరుకల బిక్షపతి,చెరుకు బాలరాజు,మారగోని అశోక్,నిడిగొండ బాలరాజు,కుర్మిండ్ల ఈశ్వర్,మిట్ట శంకరయ్య,పబ్బతి మల్లయ్య,బత్తిని సత్యనారాయణ,బీసు సత్తయ్య,పంజాల నరసయ్య,చెరుకు మల్లేష్,పరకాల అంజయ్య,పూజారి కుమారస్వామి, పంజాల సైదులు,సూదగాని సత్య రాజయ్య,ఎరుకలి పాపయ్య,బుడిగె బిక్షపతి,బైరి మహేందర్, కూనూరు మహబూబ్ పేట మాజీ సర్పంచులు అబ్బగాని వెంకట్, గాజుల మల్లేష్,మాటూరు కృష్ణమూర్తి,సూదగాని పర్శరాములు,గడ్డమీది రామచందర్,బాధితులు తోట ఆంజనేయులు, బొల్లెపల్లి సత్తయ్య,రమేష్,పొన్నగాని సుప్రజ,జిల్లాలోని అన్ని మండలాల,మండల అధ్యక్షులు ,కార్యదర్శులు,వివిధ సొసైటీ అధ్యక్షులు,గీత కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




### ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రైవేట్ ఆస్పత్రులపై చర్యలు తీసుకోవాలి

జన సముద్రం న్యూస్ భీమారం జనవరి 20: మంచిర్యాల జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రులపై జాతీయ మానవ హక్కుల మండలి సంస్థ సభ్యులు సోమవారం రోజున మంచిర్యాల కలెక్టర్ కార్యాలయంలో జరుగుతున్న ప్రజావాణిలో జాయింట్ కలెక్టర్ సభావాత్ మోతిలాల్ (రెవెన్యూ) కు వినతి పత్రం అందజేశారు, జాతీయ మానవ హక్కుల మండలి మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు గుగ్లోత్, బాలాజీ మాట్లాడుతూ జాతీయ మానవ హక్కుల మండలి జాతీయ అధ్యక్షులు ఆయిల్ లేని శ్రీనివాస్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు నక్క గంగారం ఆదేశాల మేరకు, మంచిర్యాల జిల్లాలో ప్రైవేట్ హాస్పిటల్లో ఫార్మసీ సర్టిఫికెట్ ఉంటుంది కానీ అందులో అర్హత లేని వ్యక్తులు మందులు ఇవ్వడం ద్వారా ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆటలాడుతున్నారని, జిల్లాలోని కొంతమంది ప్రభుత్వ వైద్యులు లక్షలాది రూపాయలు జీతం గా తీసుకుంటూ పేద ప్రజలకు, ఎలాంటి వైద్య సేవలు అందించకుండా ప్రైవేట్ హాస్పటల్స్ నిర్వహిస్తున్నారని అలాంటి వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని, జిల్లాలో చాలా ప్రైవేట్ హాస్పిటల్స్ లోఫైర్ సేఫ్టీ, బయో మెడికల్ వేస్టేజ్, ఆస్పత్రుల నిర్వహణకు అనుమతులు లేకుండా నిర్వహిస్తున్నారని అలాంటి వాటిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలన్నారు, కార్యక్రమంలో జాతీయ మానవ హక్కుల మండలి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లంపల్లి నాగరాజు గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రాజశేఖర్, జిల్లా కోఆర్డినేటర్ బల్ల శ్రీనివాస్, చెన్నూరు నియోజకవర్గ అధ్యక్షులు కొమ్ము కుమారస్వామి, కమిటీ సభ్యులు కేశవేణి అనిల్, డి అరుణ్ పాల్గొన్నారు

## రేపటినుండి ఇందిరమ్మ గ్రామసభలు:

జన సముద్రం న్యూస్ భీమారం జనవరి 20: ఇందిరమ్మ ఇల్లు, కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మ భరోసా, పథకాల లబ్ధిదారుల ఎంపిక కోసం రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల భీమారం మండలంలో మంగళ వారం, బుధవారం, గ్రామసభలు నిర్వహిస్తున్నట్టు భీమారం తహసిల్దార్ ఎం సదానందం తెలిపారు, తహసిల్దార్ సదానందం మాట్లాడుతూ మంగళవారం రోజునభీమారం మండలంలోని పోలంపల్లి, ఆరేపల్లి, ధర్మారం, దాంపూర్, కాజిపల్లి, నర్సింగాపూర్, కొత్తపల్లి, ఎల్కేశ్వరం, మద్దికల్, బూరుగుపల్లి 22 తేదీన భీమారం గ్రామంలో గ్రామ సభ నిర్వహిస్తున్నట్టు ప్రజలు గ్రామసభకు హాజరై వారి సందేహాలను నివృత్తి చేసుకోవాలన్నారు



### కరీంనగర్ లోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో తెలంగాణ రాష్ట్ర రీజినల్ ట్రాన్స్పోర్ట్

చిగురుమామిడి జనసముద్రం న్యూస్ జనవరి 20:

అథారిటీ మెంబర్గా నియమితులైన యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడాల రాహుల్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించిన చిగురుమామిడి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బోయిని వేణుగోపాల్, ఉపాధ్యక్షులు గట్టు ప్రశాంత్, రాణా ప్రతాప్ సింగ్, ప్రధాన కార్యదర్శి జిల్లెల రమేష్, మాజీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రెడ్డి యాదగిరి, వర్కొలు సంతోష్ పాల్గొన్నారు.



## మరణించిన కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన కౌన్సిలర్ మెట్టు బాల్ రెడ్డి

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జనవరి.20)

జనసముద్రం న్యూస్ పోచారం మున్సిపాలిటీ అన్నోజిగూడ పరిధి రాజీవ్ గృహకల్ప బ్లాక్ నెంబర్ 60లో కొన్నేళ్లుగా నివాసం ఉంటున్న లక్ష్మణ్ గౌడ్ శనివారం రోజు రాత్రి భార్యతో కలిసి సినిమా వెళ్తుండగా ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ కు గురై తీవ్ర గాయాలు కాగా చికిత్స పొందుతూ లక్ష్మణ్ గౌడ్ ఆదివారం మరణించారు.విషయము తెలుసుకున్న స్థానిక తొమ్మిదో వార్డ్ కౌన్సిలర్ మెట్టు బాల్ రెడ్డి బాధిత కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలుపుతూ రూ.5000/- వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ తో పాటు తొమ్మిదవ వార్డు అధ్యక్షులు ఏదుల్ల శ్రీను గౌడ్,కాలనీవాసులు రాజిరెడ్డి,శివ తదితరులు పాల్గొన్నారు.



## ఇద్దరు వ్యక్తుల బైండోవర్:

జనసముద్రం న్యూస్ భీమారం జనవరి 20: భీమారం మండలంలోని నర్సింగాపూర్ గ్రామానికి చెందిన (చెవుల రవి) ఇరుమళ్ళ వెంకటేష్ అనే ఇద్దరు వ్యక్తులను బైండోవర్ చేసినట్టు భీమారం తహసిల్దార్ సదానందం తెలిపారు, తహసిల్దార్ సదానందం మాట్లాడుతూ నర్సింగాపూర్ గ్రామానికి చెందిన చెవుల రవి ఇరుమళ్ళ వెంకటేష్ అనే వ్యక్తులు గతంలో వన్యప్రాణుల వేటాడిన కేసులు ఉండటంతో అటవీశాఖ వారు ముందస్తు చర్యలలో భాగంగా వారిని బైండోవర్ చేసినట్టు బైండోవర్ ఉల్లంగించినట్టయితే 2 లక్షల రూపాయల జరిమానా లేదా ఆరు నెలల జైలు శిక్ష విధించనున్నట్టు తెలిపారు

## ప్రభుత్వ పథకాల్లో భాగంగా గ్రామ ,వార్డు సభలను సద్వినియోగం చేసుకోండి-ప్రణవ్

**- ప్రతిష్టాత్మకంగా ఈ నెల 26 నుండి నాలుగు ప్రభుత్వ పథకాలు.**

**- కొన్నేళ్ల తర్వాత రేషన్ కార్డుల అమలుకు శ్రీకారం.**

**- రేపటి గ్రామ సభలు,పట్టణాల్లో వార్డు సభలను సద్వినియోగం చేసుకోండి.**

**- ప్రజా ప్రభుత్వంలో దళారి వ్యవస్థకు అవకాశం లేదు.**

**- పథకాల అమలు పేరిట డబ్బులు డిమాండ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాము.**

**- మరల దరఖాస్తుల స్వీకరణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి.**



(జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి జనవరి 20)

ఈనెల 26న ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసే నాలుగు ప్రభుత్వ పథకాలను హుజురాబాద్ నియోజకవర్గంలోని లబ్ది దారులు సద్వినియోగపరుచుకోవాలని,అలాగే ప్రభుత్వ పథ కాలకు సంబంధించి దళారి వ్యవస్థ ఉండబోదని,ప్రజా ప్రభుత్వం లో పథకాల అమలుపేరిట ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తే వారిపట్ల కఠినమైన చర్యలు తీసుకుంటామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ ఒక ప్రకటనలో తెలిపారు.కొన్నేలుగా జారికాని కొత్త రేషన్ కార్డులు ఈనెల 26 నుండి జారీ అవుతాయని ఈ నాలుగు ప్రభుత్వ పథకాలకు సంబంధించి మంగళవారం రోజున ప్రతి గ్రామంలో గ్రామ సభలు,హుజురాబాద్,జమ్మికుంట మున్సిపల్ పరిధిలో వార్డు సభలు అధికారుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని తెలిపారు.ఇదివరకు పేర్లు నమోదు కానీ వారు అధికారులు గ్రామానికి,వార్డుకు వచ్చినప్పుడు వారికి సంబంధించిన పత్రాలను లబ్ధిదారులు అందించి మరల నమోదు చేసుకోవాలని సూచించారు.నాలుగు ప్రభుత్వ పథకాల్లో భాగంగా రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇళ్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం,రైతు భరోసా పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు.అలాగే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు సహాయం చేయాలని కోరారు.



## రైతు భరోసా సర్వేని పరిశీలించిన ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ అధికారి,జిల్లా కలెక్టర్

యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి.20,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలంలోని మహదేవపూర్,మక్తఅనంతారం గ్రామాలలో రైతు భరోసా,రేషన్ కార్డులు,ఆత్మీయ భరోసా పథకాల సర్వే ని ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇన్చార్జి అధికారి అనిత రామచంద్రన్,జిల్లా కలెక్టర్ హనుమంతరావు పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో నాగిరెడ్డి,జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్,రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.క్షేత్రస్థాయిలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పొరపాట్లు లేకుండా చూడాలని సూచించారు.

## ప్రాణాలు పోతున్న పాలకులకు పట్టదా...?

### ఇంకా ఎన్ని ప్రాణాలు పోతే అండర్ పాస్ నిర్మాణం చేపడతారు

### ఇప్పటికైనా ప్రభుత్వము వెంటనే స్పందించి ప్రభుత్వ ఐటిఐ దగ్గర అండర్ పాస్ నిర్మాణం చేపట్టి ప్రజల ప్రాణాలను కాపాడాలి






యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి.20,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:-గత పది సంవత్సరాల నుండి అనేకమంది ప్రజలు ప్రభుత్వ ఐటిఐ దగ్గర నేషనల్ హైవే రోడ్డు దాటుతూ ప్రాణాలు పోగొట్టుకుంటే ఈ పాలకులకు పట్టదా..? ఇంకా ఎన్ని ప్రాణాలు పోతే అండర్ పాస్ నిర్మాణం చేపడతారని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, రైతు సమన్వయ సమితి మాజీ జిల్లా అధ్యక్షులు కొలుపుల అమరేందర్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.ఇప్పటికైనా తక్షణం భువనగిరి ఐటిఐ దగ్గర జాతీయ రహదారి పైన అండర్ పాస్ నిర్మాణాన్ని చేపట్టి ప్రజల ప్రాణాలను కాపాడాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు.సోమవారం రోజున అండర్ పాస్ నిర్మాణ సాధన కమిటీ ఆధ్వర్యంలో భువనగిరి ప్రభుత్వ ఐటిఐ దగ్గర నేషనల్ హైవే దాటి రామకృష్ణాపురం పెంచికల్ పహాడ్ తోపాటు ఇతర గ్రామాలకు వెళ్లడానికి అండర్ పాస్ నిర్మాణం చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలతో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించినారు.ఈ ధర్నా కార్యక్రమానికి మద్దతుగా నర్సింహ,అమరెందర్ పాల్గొని మాట్లాడుతూ రామకృష్ణాపురం ,పెంచికల్ పహాడ్ గ్రామాలతో పాటు నాలుగు మండలాలకు చెందిన 40 గ్రామాలకు పైగా ప్రజలు జాతీయ రహదారిని దాటి భువనగిరికి ఇతర ప్రాంతాలకు నిత్యము వివిధ అవసరాల కోసం విద్యా,వైద్యము,ఉపాధి, వ్యాపారము, చేతివృత్తిదారులు ,రైతులు,వ్యవసాయ కూలీలు వందలాదిమంది రాకపోకలు కొనసాగిస్తున్నారని అన్నారు.కానీ రోడ్డు దాటడానికి సరైన మార్గం లేక అండర్ పాస్ నిర్మాణం చేయకపోవడంతో రోడ్డు దాటుతూ ప్రమాదాల గురై తమ విలువైన ప్రాణాలను కోల్పోతున్నారని ఇప్పటికే కేర్చుపల్లి మాజీ సర్పంచి భర్త బాలరాజు,చీమల కొండూరుకు చెందిన బుగ్గ కిష్టయ్య, పోచంపల్లికి సంబంధించి సత్తిరెడ్డి లాంటి వాళ్లు 20 మందికి పైగా చనిపోయి 80 మందికి పైగా గాయపడి అంగవైకల్యంతో వికలాంగులుగా మారారని ఆవేదన వెలిబుచ్చారు.గాయపడిన వాళ్లు తమ వైద్యం కోసం లక్షల రూపాయలు ఖర్చు చేశారని నేటికీ పని చేసే పరిస్థితులు లేరని,చనిపోయిన వ్యక్తుల కుటుంబాలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.ఆనాడు రోడ్డు నిర్మాణం జరిగిన నాడే అండర్ పాస్ నిర్మాణం చేపట్టేది ఉండనని ఇప్పటికైనా హైవే అథారిటీ అధికారులు,జిల్లా కలెక్టర్,స్థానిక పార్లమెంట్ సభ్యులు,ద శాసనసభ్యులు స్పందించి అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు అండర్ పాస్ నిర్మాణం కోసం తగిన బాధ్యత తీసుకోవాలని,చనిపోయిన కుటుంబాలకు 25 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని, ప్రమాదంలో గాయపడి వికలాంగులైన వారికి నష్టపరిహారంతో పాటు నెల నెల పెన్షన్ ఇవ్వాలని లేకపోతే పోరాటాన్ని ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిఎస్పి రాష్ట్ర మాజీ కార్యదర్శి బట్టు రామచంద్రయ్య,మాజీ మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు,సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి పాండు,జిఎంపిఎస్ జిల్లా అధ్యక్షులు దయ్యాల నర్సింహ్మ,అండర్ పాస్ నిర్మాణ సాధన కమిటీ కన్వీనర్ సిల్వేరు ఎల్లయ్య,కో- కన్వీనర్లు మందడి సిద్ధారెడ్డి,కంచి మల్లయ్య,సిల్వేరు మధు,కళ్లెం సుదర్శన్ రెడ్డి,బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు,డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్,సిపిఎం భువనగిరి పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ,మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య,కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కార్యదర్శి అన్నంపట్ల కృష్ణ,మాజీ మార్కెట్ కమిటీ వైచైర్మన్ అబ్బగాని వెంకటేశం,భువనగిరి మండలం మాజీ ఎంపీపీ కేశపట్నం రమేష్,మాజీ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు,పెంచికలపహాడు మాజీ సర్పంచ్ సిల్వేరు పుష్ప,బాల్ద ఐలయ్య,వీరవెల్లి మాజీ ఎంపిటిసి రాచమల్ల లక్ష్మి,కేర్చపల్లి మాజీ సర్పంచి దయ్యాల విజయ,సింగిల్ విండో డైరెక్టర్ చింతల వెంకటరెడ్డి,ఆయా గ్రామాలకు సంబంధించిన వాకిటి వెంకటరెడ్డి,కొలను రామ్ రెడ్డి, బుగ్గ చంద్రమౌళి,దొడ్డి దొడ్డి బిక్షపతి,కొమురవెల్లి వెంకటరెడ్డి, బాల రాములు,భువనగిరి రాములు,శివ,రాహుల్,చంద్రమౌళి,భాగ్యమ్మ,పుష్ప,శేఖర్ రెడ్డి, అశోకు, బలరాం,పారిజాత,జనార్ధన్,అశోక్,యాదగిరి,మైసయ్య,పోషయ్య,కృష్ణ పాల్గొన్నారు.



## కంగ్టి లో జనం సాక్షి క్యాలెండర్ ను అవిస్కరించిన తహసిల్దార్ అబ్దుల్ నజిమ్ ఖాన్

### ఎస్సై విజయ్ కుమార్

కంగ్టి ప్రతినిధి జన సముద్రం న్యూస్ నవంబర్ 20కంగ్టి నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల కేంద్రంలో జనంసాక్షి రిపోర్టర్ .గణపతి మంగళ వారం నాడు కంగ్టిలోని ప్రభుత్వ కార్యాలయంలో తహశీల్దార్ అబ్దుల్ నజిమ్ ఖాన్ ఎస్సై విజయ్ కుమార్ చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్. జనం సాక్షి దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించడం చాలా సంతోషదాయకం అని అన్నారు. ఎస్సై విజయ్ కుమార్ మాట్లాడుతూ పత్రిక అనేది ప్రజలకు ప్రభుత్వానికి మధ్యవర్తిగా ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో ముఖ్య పాత్ర వహిస్తుంది అనియాన్నారు.తహసిల్దార్, మరియు ఎస్సై విజయ్ కుమార్ కి జనం సాక్షి దినపత్రిక రిపోర్టర్ .గణపతి శాలువాతో సన్మానం చేశారు ఈ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు శంకర్ ,బాబు,రిపోర్టర్ ఎన్.ప్రకాశ్,వగ్గే. శిశిర్, తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేద వైశ్య కుటుంబానికి చేయూత

(జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి జనవరి 20)

హుజరాబాద్ పట్టణం లో గత కొద్ది రోజుల క్రితం మాడ మహేందర్ అనే నిరుపేద వైశ్యుడు మృతి చెందడం జరిగింది.వారి ఆర్థిక పరిస్థితిని చూసి మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధికా శ్రీనివాస్ గార్ల సూచన మేరకు ఆర్యవైశ్య సంఘ పట్టణ అధ్యక్షుడు సుద్దాల హరిశంకర్,కార్యదర్శి నూక శ్రీనివాస్ మరియు కార్యవర్గ సభ్యులు దాతల సహకారంతో దహన సంస్కారాలు మరియు వారి పోషణ కొరకు 1 లక్ష 18 వేల రూపాయలను విరాళాలుగా సేకరించి వారి కుటుంబానికి సహాయ సహకారాలు అందించడం జరిగింది..ఇందుకు గాను మాడ మహేందర్ కుటుంబ సభ్యులు చైర్మన్ గందే రాధికా-శ్రీనివాస్ కు మరియు ఆర్య వైశ్య సంఘానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం పెద్దలు కోశాధికారి రేణికుంట్ల సురేష్ ,పాల కృష్ణ మూర్తి,చందా విద్యాసాగర్, భూపతి లచ్చన్న ,ఐత సురేందర్ ,అప్పన రమేష్ , చందా నగేష్, తదితరులు పాల్గొన్నారు



## ప్రధానోపాధ్యాయులపై దాడిని ఖండిస్తూ ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలతో నిరసన

చొప్పదండి(జనసముద్రం న్యూస్): మండలంలోని ఆర్నకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో సోమవారం రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కగుడ ఉన్నత పాఠశాల లో ప్రధానోపాధ్యాయులు కంబాలపల్లి రాములు పై దాడికి పాల్పడిన వారిని, కఠినంగా శిక్షించాలని కోరుతూ మధ్యాహ్నం భోజనం విరామ సమయంలో, ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి, నిరసన వ్యక్తం చేసి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి దీక్షితులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు రాజమౌళి, వెంకటేశ్వరరావు, గంగాధర్ పాల్గొన్నారు.



## తాగునీరు కోసం ఆందోళన

ఖానాపూర్ నియోజకవర్గం, జనవరి 20, (జన సముద్రం న్యూస్):

ఖానాపూర్ నియోజకవర్గం స్థానిక పట్టణ కేంద్రంలో మంచినీటి కోసం కాలనీవాసులు ఆందోళన చెందుతున్నారు. సోమవారం ఖానాపూర్ కేంద్రంలోని కొమురం భీం చౌరస్తా లో గల డబుల్ బెడ్ రూమ్ కాలనీలో మంచి నిటి సమస్యలు ఎదుర్కొంటున్నమని ఆవేదన వ్యక్తం చేస్తూ స్థానిక మున్సిపల్ కార్యాలయం ముందు ఆ కాలనీవాసులు నిరసన వ్యక్తం చేస్తూ నీటి సమస్య పరిష్కరించాలని స్థానిక మునిసిపల్ కమిషనర్ కు ఆ కాలనీవాసులు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ కేంద్రం లోని కొమురం భీమ్ డబుల్ బెడ్ రూమ్ కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.



## పార్టీ సభ్యుల సహకారంతో డివిజన్‌లో భవిష్యత్తు ప్రణాళికలు,

మల్కాజ్గిరి జనసముద్రం న్యూస్ 20:నేరేడుమెంట్ 136 డివిజన్ బీజేపీ పార్టీ డివిజన్ స్థాయి సమావేశాన్ని సోమవారం పార్టీ ఆఫీస్ డిఫెన్స్ కాలనీలో కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి నిర్వహించారు. ముందుగా 136 డివిజన్ నేరేడ్‌మెట్ అధ్యక్షుడిగా నియమితులైన ఆదిత్యకు అభినందనలు తెలియచేయడం, అనంతరం మన పార్టీ సభ్యుల సహకారంతో డివిజన్‌లో భవిష్యత్తు ప్రణాళికలు, సాధించాల్సిన లక్ష్యాలను చర్చించారు. రాబోయే రోజుల్లో నేరేడ్‌మెట్, యాప్రాల్‌లో పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చెయ్యాలి అని కార్పొరేటర్ కోరడం జరిగింది. ఈ సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు కొత్తపల్లి ఉపేందర్ రెడ్డి ,గోపు రమణ రెడ్డి,ప్రసన్న, సత్యనారాయణ, పంకజ్ శ్రీనివాసన్, రాజి రెడ్డి,శ్యామ్, ఆకారం సాయి, ఆల్బర్ట్, రాధా కృష్ణ, సురేష్, గ్రీజ, సుమలత, మహిళా నాయకులు, పార్టీ సభ్యులు, పాల్గొన్నారు.




## చైతన్య విద్యాలయం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి చైతన్య విద్యాలయం లో చదివిన 1994-95 బ్యాచ్ కి సంబంధించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం పాలక ఎస్టేట్స్ లోని ఎస్ వి గెస్ట్ హౌస్ జరిగింది. పదవ తరగతి పూర్తి అయి 30 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో 40మంది పూర్వ విద్యార్థులు పాల్గొని చదివిన రోజులను, జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. కొన్ని నెలల క్రితం మరణించిన పాఠశాల కస్పాండెంట్ శ్రీ తాడూరి చంద్రయ్య చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సూదగాని రాజు, శాగంటి సత్యనారాయణ, కోమటిరెడ్డి ప్రసన్న, నైమా సుల్తానా శ్రీవిద్య, మాలతి లత, సిరాజ్ ఉర్ రెహ్మాన్, రాకేష్, స్వరూప్, వెంకట రమణ, ఉదయభాను ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో (60) ఫిర్యాదులు

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జనసముద్రం న్యూస్ 20:జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యల అర్జీలను డిఆర్ఓ హరిప్రియ తో కలిసి మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి స్వీకరించారు. మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో (60) ఫిర్యాదులు అందాయన్నారు. సంబంధిత శాఖల జిల్లా అధికారులు స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టరు సూచించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖలలో ప్రజా సమస్యలను సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంట వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు.



## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అర్హులైన వారికి రేషన్ కార్డులు ఇండ్లు ఇవ్వాలని కమిషనర్ కు వినతిపత్రం

జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి ు

అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు మరియు ఇండ్లు లేని నిరుపేదలకు అందరికీ ఇండ్లు ఇవ్వాలి అని బిఆర్ఎస్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఈరోజు మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసన తెలిపి అనంతరం భువనగిరి మున్సిపల్ కమిషనర్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఏవి కిరణ్ కుమార్, బిఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్లు ఖజా అజిముద్దీన్, దిడ్డికాడి భగత్, పంగరెక్క స్వామి నాయకులు ఇట్టబోయిన గోపాల్, చేన్న మహేష్, కుశంగల రాజు, తుమ్మల పాండు కో ఆప్షన్ సభ్యులు అఫ్జల్ నాయకులు బర్రె రమేష్, తాడూరు బిక్షపతి, ఇక్బాల్ చౌదరి, కాజం, బబ్లు, ఇస్మాయిల్ కాలేరు లక్ష్మణ్ సుభాష్, రహీం, నయీమ్, శాగంటి నరసింహ, నితీష్, సూరజ్, సైదులు తదితరులు పాల్గొన్నారు.



## ఆస్పత్రిలో నార్మల్ డెలివరీలను పెంచేలా చూడాలి - కరీంనగర్ జిల్లా డీఎంహెచ్వో వెంకటరమణ

కరీంనగర్/చొప్పదండి(జనసముద్రం న్యూస్):గుమ్లాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నార్మల్ డెలివరీలను పెంచేలా చూడాలని కరీంనగర్ జిల్లా డిఎంహెచ్ఓ వెంకటరమణ ఆదేశించారు. మండలంలోని, గుమ్లాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం పరిశీలించారు. ఆస్పత్రిలో అవుట్ పేషెంట్, ఇన్ పేషెంట్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. గర్భిణీస్త్రీ వివరాలను అడిగి వారికి అందిస్తున్న సేవలలు తెలుసుకున్నారు. సాధారణ ప్రసవాల వల్ల కలిగే ప్రయోజనాలు మహిళలకు వివరించారు. మంచి పరి పూర్ణమైన పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు, ప్రసవాల సంఖ్య పెంచాలన్నారు, ఆరోగ్య మహిళ కార్యక్రమం గురించి, మహిళలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ అరుణ, సూపర్వైజర్ శోభ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## దేవాదాయ అటవీ శాఖ మంత్రి మర్యాద పూర్వకంగా కలిసిన ఖానాపూర్ ఎమ్మెల్యే

ఖానాపూర్ నియోజకవర్గం, జనవరి 20, (జన సముద్రం న్యూస్):- దేవాదాయ శాఖ, అటవీ శాఖ మంత్రి కొండ సురేఖ ను, హైదరాబాదులోని వారి నివాస గృహంలో సోమవారం ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బోజ్జు పటేల్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఖానాపూర్ నియోజకవర్గంలోని పోడు భూముల సమస్యలను, కడెం మండల కేంద్రంలోని లక్ష్మీపూర్ లిఫ్ట్ ఇరిగేషన్, పలు దేవాలయాలకు నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం, కడెం మండల, లక్ష్మీపూర్ గ్రామ నాయకులుకిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బి రమేష్ రాపెల్లి రాజలింగు, మాజీ సర్పంచ్ తిరుపతి, లచ్చున్న, శంకర్,శేఖర్,దుర్గం మల్లేష్ దస్తురాబాద్ మండల అధ్యక్షుడు, రాజేశ్వర్ రెడ్డి, మొగిలి నాగరాజు, రేంకల శ్రీనివాస్, మోరపాక రాజు, తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లు ఘనంగా నిర్వహించాలని

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జనసముద్రం న్యూస్ 20:గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లు ఘనంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టరు వియయేందర్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ నెల 26 న కలెక్టరేట్ ఆవరణలో నిర్వహించబోయే గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై సోమవారం జిల్లా రెవిన్యూ అధికారి హరిప్రియ తో కలిసి జిల్లా అధికారులు, పోలీసు అధికారులతో సమీకృత అధికారుల కార్యాలయ మిని సమావేశ మందిరంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. పోలీస్ గౌరవ వందన స్వీకరణ, బందోబస్తు ఏర్పాట్లను నిర్వహించాలని, స్టేజ్, సీటింగ్, పి.ఎ. సిస్టమ్, త్రాగునీరు,పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృ ద్ధ, సంక్షేమ పథకాలు పై సందేశ పుస్తకమును నిర్ధేశించిన సమయంలోపు రూపొందించాలని, పాఠ శాలల విద్యార్థినీ విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని, గ్రౌండ్ లో మెడికల్ టీమ్ తో ఎమర్జెన్సీ సేవలు, నిరంతరాయ విద్యుత్ సరఫరా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఉత్తమ సేవలందించే ఉద్యోగులను గుర్తించి ఉత్తమ సేవా ప్రశంసా పత్రాల కోసం ప్రతిపాదనలు పంపాలని కోరినారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నా అత్యంత ప్రతిష్టాత్మకమైన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను తెలియచేసే స్టాల్స్ ఏర్పాట్లు కు సన్నదంగా ఉండాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లా అధికారులు సమన్వయంతో




గణతంత్ర దినోత్సవ వేడుకలను విజయంతం చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా స్థాయి నుండి గ్రామ స్థాయి వరకు నిర్వహించే ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలలో ప్రోటోకాల్ నిబంధనలను జిల్లా అధికారులు ఖచ్చితంగా పాటించాలని ఈ సందర్భంగా ఆదేశించారు. కార్యక్రమంలోసంబందిత ఎసిపి రాములు, ఎఓ రామోహన్, జిల్లా సంబంధిత శాఖల అధికారులు, పోలీసు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఏకగ్రీవంగా ఎన్నికైన హుజురాబాద్ పాపారావు బొంద ఆటో యూనియన్



(జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి జనవరి 20)

హుజురాబాద్ డివిజన్ పాపారావు బొంద ఆటో యూనియన్ నూతన కమిటీ ఏకగ్రీవం ఎన్నికయ్యారు. అధ్యక్షుడిగా ఇసంపల్లి రాజేందర్, అధ్యక్షుడిగా కొంగ ప్రవీణ్, ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాసరావు, కోశాధికారి బాణాల రాజు, ప్రచార కార్యదర్శి రొంటాల లక్ష్మణ్, కార్యవర్గ సభ్యులుగా చల్లూరి వేణు, లోకిని తిరుపతి, ఎండి రఫీ, గుండాల మధు, ఎండి అంకుష్ ,ఎండి భాష ,దాట్ల రవి, కే స్వామి, లింగారెడ్డి, లను నూతన కమిటీ గా పాపారావు బొంద ఆటో డ్రైవర్లు అందరూ కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గ సభ్యులను ఈ సందర్భంగా ఆటో యూనియన్ సభ్యులందరూ అభినందించి శు భాకాంక్షలు తెలిపారు




## నిర్విరామంగా కొనసాగుతున్న బొజ్జన్న బువ్వ అన్నదాన సత్రం.

ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ జనవరి 20

ఉట్నూర్ : ఐటిడిఏ కార్యాలయం ఎదుట గత మూడు సంవత్సరాల నుండి బొజ్జన్న బువ్వ అన్నదాన సత్రం నిర్విరామంగా కొనసాగుతుంది. ఈ అన్నదాన సత్రం సూదుర ప్రాంతాల నుండి వచ్చే పేద ప్రజల ఆకలిని తీర్చేందుకు ఏర్పాటు చేయడం జరిగిందని టీపీసీసీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మహమ్మద్ మోబిన్ పేర్కొన్నారు. ఈ ప్రాంతాల్లోని సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్యే వేడ్మ బొజ్జు పటేల్ నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు లింగపల్లి చంద్రయ్య, జిల్లా ఆర్టీఏ సభ్యులు దూట రాజేశ్వర్, యూత్ కాంగ్రెస్ ఖానాపూర్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు అరికిళ్ల పరమేశ్వర్,ఎస్సి సెల్ మండల అధ్యక్షులు అచ్చ దేవానందం,సామాజిక కార్యకర్త మెస్రం జైవంత్,యూత్ కాంగ్రెస్ నాయకుడు సల్లు భాయ్, కలిం పాషా,అక్షయ్, నందు తదితరులు





## క్రీడలు వ్యక్తుల మానసిక, శారీరక వికాసానికి ఎంతో అవసరం: సీపీ సుధీర్ బాబు ఐపీఎస్

### సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో ప్రారంభమైన ఆరవ ఎడిషన్ రాచకొండ పోలీస్ స్పోర్ట్స్ మీట్- 2025

మల్కాజ్గిరి జనసముద్రం న్యూస్ 20:

క్రీడలు వ్యక్తుల మానసిక వికాసానికి మరియు శారీరక వికాసానికి తోడ్పడుతాయని రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ఐపీఎస్ పేర్కొన్నారు. ఈరోజు సరూర్ నగర్ స్టేడియంలో ఘనంగా ప్రారంభమైన ఆరవ రాచకొండ పోలీస్ కమిషనరేట్ వార్షిక స్పోర్ట్స్ మీట్-2025 ప్రారంభ కార్యక్రమంలో ముఖ్య అతిథి కమిషనర్ మాట్లాడుతూ క్రీడలు మన జీవితంలో ముఖ్య భాగమని, వివిధ రకాల మానసిక శారీరక ఒత్తిడులను అధిగమించడానికి క్రీడలు ఎంతో ఉపకరిస్తాయని పేర్కొన్నారు. రాచకొండ పోలీసులు శాంతిభద్రతల పరిరక్షణ కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని, గరిష్ఠ శిక్షారేటు సాధిస్తూ గొప్పగా పని చేస్తున్నారని, వారికి విధి నిర్వహణలో ఎదురయ్యే ఒత్తిడులను మరియు వివిధ రకాల సవాళ్ల నుంచి ఉపశమనం పొందేలా మరియు నూతనత్తేజంతో తమ విధి నిర్వహణలో పాల్గొనేలా చేయడానికి స్పోర్ట్స్ మీట్ నిర్వహిస్తున్నామన్నారు. ఈ క్రీడా పోటీల ద్వారా వివిధ పోలీస్ విభాగాల మధ్య సుహృద్భావ వాతావరణం మరియు సమిష్టితత్వం ఏర్పడుతుందన్నారు. మూడు రోజుల పాటు జరిగే ఈ పోటీల్లో అన్ని రకాల ప్రధాన క్రీడా విభాగాల్లో పోటీలు నిర్వహిస్తామని, గెలుపోటముల కంటే పోరాటమే ధ్యేయంగా క్రీడల్లో పాల్గొనాలని పేర్కొన్నారు. ఈ పోటీల్లో పోలీసు సిబ్బంది జట్లు మాత్రమే కాక మినిస్టిరియల్ సిబ్బందికి కూడా ఒక ప్రత్యేక జట్టు ఉంటుందని, అన్ని జట్లూ క్రీడా స్పూర్తిని ప్రదర్శించాలని, ఆటల్లో ఎటువంటి అవకతవకలకు పాల్పడకూడదని సూచించారు. ప్రతి ఏటా క్రమం తప్పకుండా పోటీలు నిర్వహిస్తామని, రాచకొండ పరిధిలో పనిచేస్తున్న అన్ని పోలీసు విభాగాల సిబ్బంది మరియు మినిస్టీరియల్ సిబ్బంది కూడా ఈ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిపి యాదాద్రి రాజేష్ చంద్ర ఐపీఎస్, డిసిపి ఎల్బీనగర్ ప్రవీణ్ కుమార్ ఐపిఎస్, డిసిపి మల్కాజ్గిరి పద్మజ ఐపిఎస్, డిసిపి క్రైమ్ అరవింద్ బాబు, డిసిపి మహేశ్వరం సునీత రెడ్డి, డిసిపి ఎస్ఓటి 1 రమణారెడ్డి, డిసిపి ఎస్ఓటి 2 మురళీధర్, డీసీపీ ట్రాఫిక్ శ్రీనివాస్, డిసిపి అడ్మిన్ ఇందిరా, డీసీపీ సైబర్ క్రైమ్ నాగలక్ష్మి, డిసిపి ఉమెన్ సేఫ్టీ ఉషా విశ్వనాథ్, ఏసీపీ ఐటీ సెల్ నరేందర్ గౌడ్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.




## ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం

చొప్పదండి(జనసముద్రం న్యూస్):ఎల్లంపల్లి ప్రాజెక్టు నుండి చొప్పదండి నీయోజకవర్గంలో గంగాధర మండలం నారాయణపూర్ రిజర్వాయర్ కు గోదావరి జలాలను విడుదల చేయడంతో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ చొప్పదండి నియోజకవర్గం లోని రైతుల సంక్షేమమే లక్ష్యంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. రైతులు సాగు చేసిన యేసంగి పంటలు ఎండిపోకుండా చివరి మడి వరకు సాగునీరు అందజేస్తున్న ఘనత ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు దక్కుతుందన్నారు. గంగాధర గడ్డపై గోదారమ్మను పరవాళ్ళు తొక్కించి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అపర భగీరథుడిగా మారాడని కొనియాడారు. గత కేసిఆర్ ప్రభుత్వం హాయంలో 10 ఏండ్లలో ఒక్కసారి కూడా జనవరి మాసంలో నీటిని విడుదల చేయలేదని గుర్తు చేశారు. పంటలు ఎండిపోతున్నాయి సాగునీరు విడుదల చేయించాలని రైతుల కోరితే రాళ్ల వాన పడి పంటలు ఎండిపోయాయి అనుకోవాలని రైతులను అవమానపరిచిన చరిత్ర టిఆర్ఎస్ పార్టీ నాయకులదని గుర్తు చేశారు. నారాయణపూర్ రిజర్వాయర్ కు నీటిని విడుదల చేయించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యముకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ తోట కరుణాకర్, మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, రోమాల రమేష్, దోర్నాల శ్రీనివాస్ రెడ్డి, బూరుగు గంగన్న, వొడ్నాల యగ్నేష్, రాచమల్ల భాస్కర్, గంగాధర సుదర్శన్, నాగేందర్, పడాల రాజయ్య, తాళ్ల శ్రీనివాస్, నగేష్, గుజ్జుల బాపురెడ్డి, నరస గౌడ్, అట్ల రాజిరెడ్డి, బత్తిని సత్తయ్య, మోహన్ రెడ్డి, జారతి సత్తయ్య,రాజేశం, మ్యాక వినోద్, ఆది పెల్లి శ్రీనివాస్, కరీం, సంపత్, కుమారస్వామి, ముచ్చె శంకర్, పల్నాటి శంకర్, మధు, కర్ణాకర్ రైతులు పాల్గొన్నారు



## బొమ్మల కొలువు:

జన సముద్రం న్యూస్ జైపూర్ జనవరి 20: జైపూర్ మండల కేంద్రంలోని సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ లో లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం రోజున బొమ్మల కొలువు నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డైరెక్టర్ (ఈ అండ్ ఎం. ఆపరేషన్) డి సత్యనారాయణ రావు సతీమణి హరిణి డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్ పర్సనల్) జి వెంకటేశ్వర్ రెడ్డి సతీమణి సునీత ముఖ్యఅతిథిగా హాజరయ్యారు, వీరిని సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ఈడి రాజశేఖర్ రావు సతీమణి వెంకటలక్ష్మి జిఎం (పి సి ఎస్) కే శ్రీనివాసులు సతీమణి సు మీద, లేడీస్ క్లబ్ సెక్రటరీ స్రవంతి వేణుగోపాల్ రావు ముఖ్య అతిథులకు స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందజేశారు బొమ్మల కొలువు వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరైన ముఖ్య అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి బొమ్మల కొలువు వేడుకలను ప్రారంభించారు, ముఖ్య అతిథులుగా హాజరైన, వారు మాట్లాడుతూ తెలుగు ప్రజల సాంప్రదాయంగా నిర్వహించే బొమ్మలు కొలువు వేడుకలు ఇప్పటికీ ఏమాత్రం వన్నెతెగకుండా మహిళలందరూ ఉత్సాహంగా నిర్వహించు కోవడం చాలా ఆనందదాయకంగా ఉందని ఉన్నారు, బొమ్మల కొలువు మన పూర్వీకుల నుండి వచ్చిన గొప్ప సంప్రదాయం దీనిని భవిష్యత్తులో కూడా ముందు తరాల వారికి అందించాలని అలాగే బొమ్మల కొలువు వేడుకలలో భాగంగా లేడీస్ క్లబ్ ఆవరణలో వేసిన రంగులలో ఆకట్టుకున్నాయి, అలాగే వివిధ రకాల బొమ్మలను చాలా చక్కగా అలంకరించి చూడ ముచ్చటగా తయారు చేశారు, సంక్రాంతి పండుగ ఏర్పాటు చేసిన భోగి సెట్ ,సీతారాముల పట్టాభిషేకం, చిన్ని కృష్ణుని బాల్యానికి సంబంధించిన బొమ్మలు, దేవి నవదుర్గలు ప్రతిబింబించేలా క్రిస్మస్ పండుగ జీసస్ బొమ్మలు ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో లేడీస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు



## పేదలకు ఇళ్ల స్థలాలు ఇండ్లను వెంటనే మంజూరు చేయాలి గ్రామీణ పేదల సంఘం ఆధ్వర్యంలో కరపత్రాలు విడుదల

ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ జనవరి 20

పేదలకు ఇండ్ల స్థలాలు ఇండ్ల మంజూరు చేయాలని కోరుతూ గ్రామీణ పేదల సంఘం ఆచారంలో ఈనెల 27 న ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయం ముందు నిరసన ప్రధర్శనకు సంబంధించిన కరపత్రాలను గ్రామీణ పేదల సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షులు దారేంగుల ఎల్లయ్య సోమవారం జన్నారం మండలంలోని తెలంగాణ తల్లి విగ్రహా ముందు కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఎన్నికలు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయాలని అటవీ భూములకు హక్కు పత్రాలు అర్హులైన పేద ప్రజలకు అందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ పేదల సంఘం రాష్ట్ర నాయకులు దర్రాగుల ఎల్లయ్య జిల్లా ఉపాధ్యక్షులు వేముల నరసయ్య. రాజమౌళి. మహిళా సంఘం నాయకురాలు సంధ్య, లక్ష్మి మండల నాయకులు రాగుల కిషన్, తదితరులు పాల్గొన్నారు.